వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 23 ఆగస్టు 2023

## సీఎం జగన్ పాలనలో మైనారిటీలకు సముచిత గౌరవం మంత్రి కాకాని



వాల్మీకిపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త:

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ముస్లీం మైనా రిటీలకు సముచిత స్థానం గౌరవం కల్పించినట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి అన్నారు. మంగళ వారం మదనపల్లెలో అభివద్ధి పనులపై సమీక్షకు హాజరైన మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా డైరెక్టర్ కలీమ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మైనారిటీల సామాజిక అభివద్ధి ఉర్దూ భాషాభివద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నందుకు మంత్రికి కతజ్ఞతలు తెలిపారు. వైసీపీ పాలనలో మైనారిటీలకు పెద్ద పీఠ వేసి ఆదరిస్తున్నట్లు తెలిపారు. మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి స్పందిస్తూ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు పార్టీలకు అతీతంగా పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి చేకూర్చుతున్నట్లు తెలిపారు. హజ్ యాత్రకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని రద్దు చేసినప్పటికి ఆభారాన్ని హజ్ యాత్రికులపై పడకుండా రాష్ట్ర ప్రభుత్వం భరించడం గమనార్హమన్నారు. భవిష్యత్తులోను మైనారిటీల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కార్యక్రమాలను తీసుకురానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రూట రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్‌ఖాన్ పాల్గొన్నారు.

## పుల్లంపేటలో కాకి బంగారం కళకలం

పుల్లంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలో కాకి బంగారం కళకలంతో వడ్డీ వ్యాపారులు మోసపోతూ లబోదిబోమంటున్నారు. రెండు మూడు నెలల్లో వరుసగా ఈ కాకి బంగారం(నకిలీ బంగారం)ను అసలు బంగారంగా చూపించి కుదువ పెట్టి వారినుంచి డబ్బులు తీసుకొన్న సంఘటనలతో భయాందోళన చెందుతున్నారు. ఇదేకోవలో మంగళవారం చంద్రశేఖర్‌రెడ్డి అనేవ్యక్తి దగ్గర బంగారు కమ్మలు అని చెప్పి కుదువ పెట్టి 25 వేలు రూపాయలు తీసుకొని ఉడాయించారు. చంద్రశేఖర్‌రెడ్డి అది బంగారా కాదా అనే విషయాన్ని క్షణాల్లో తెలుసుకుని వారికోసం ప్రయత్నించినా అప్పటికే ఆ మహిళ ఆ పరిసర ప్రాంతాల్లో కనిపించకుండా వెళ్లిపోయినట్లు రెడ్డి పుల్లంపేట పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఆమె పేరు కట్టె సుజాత అని ఆమె పుల్లంపేట శివారులలో గృహనిర్మాణాల దగ్గర కూలీగా పనిచేస్తున్నానని చెప్పి బుట్ట కమ్మలను కుదువ పెట్టిందని, తనకు అత్యవసరంగా డబ్బులు అవసరమని వెంటనే ఇవ్వాల్సిందిగా కోరడంతో 25 వేల రూపాయలు ఇచ్చినట్లు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మొత్తం మీద నకిలీ బంగారం పెట్టి కిలాడి లేడి 25 వేల రూపాయలు మోసం చేసి తీసుకొని పరారు కావడం చూస్తుంటే ఇది ఓ గ్యాంగ్ పనేనని అర్థమవుతోంది. డబ్బు తీసుకున్న 5 నిముషాల్లో ఇటు పోలీసులు, అటు కుదువ పెట్టుకున్న వ్యక్తి మండల కేంద్రమంతా గాలించినా వారి ఆచూకి కనపడకపోవడంతో వారు ఏదైన వాహనాల్లో వచ్చి ఈ విధంగా మోసం చేసి పరార్ అయ్యారేమోనని వారు పేర్కొన్నారు. ఏది ఏమైనా పుల్లంపేటలో ఇటీవల కాలంలో వరుసగా నకిలీ బంగారాన్ని కుదువ పెట్టి డబ్బులు తీసుకోవడం చూస్తుంటే ఈ ముఠా ఎంత పెద్దదో ఇట్టే అర్థం చేసుకోవచ్చని పేర్కొంటున్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

### అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### మదనపల్లెలో మూడు నియోజకవర్గాల అధికారులతో సమీక్ష

### జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, హాజరైన వివిధశాఖల అధికారులు

మదనపల్లె, ఆగస్టు 22 ప్రభాతవార్త :

నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు వేగవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్‌శాఖా మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయ సమావేశపు హాలులో పీలేరు, తంబళ్ళపల్లె, మదనపల్లె నియోజకవర్గాల అధికారులతో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, నవాజ్ బాషా, జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గాల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్దితో పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వివిద అభ్రివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రజలకు పారదర్శక పాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. ప్రజలకు వందశాతం సంతృప్తి స్తాయిలో సంక్షేమ పథకాలు అందేవిధంగా ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలన్నారు. ముఖ్యంగ నవరత్నాలు పేదలందరికి అందేలా చూడాలన్నారు. ఇండ్ల నిర్మాణలు వేగవంతం చేసి గృహప్రవేశాలు చేపట్టాలన్నారు. జగనన్న హౌసింగ్ లేవుట్లలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. నాడు-నేడు పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యాభివృద్ధి ద్వారా ప్రగతి సాధ్యం అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వేల కోట్ల రుపాయలను ఖర్చు చేస్తోందన్నారు. అధికారులు బాధ్యతతో పనులు చేయించాలన్నారు. గ్రామీణ ప్రజలకు ఇంటి ముంగిటికే వైద్యసేవలను అందించేందుకు ప్రభుత్వం ప్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలు చేస్తోందని, 104 వాహనం ద్వారా డాక్టర్లు ప్రజల వద్దకు చేరి ఆరోగ్యచికిత్సలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సాధ్యమైనంత వరకు అక్కడే వైద్యం అందించాలన్నారు. బయట ప్రాంతాలకు రెఫర్ చేయకుండా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రతిరోజూ వైద్య చికిత్సల కోసం ఆసుపత్రికి ఎంతమంది రోగులు వస్తున్నారు. ఎంతమందికి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. తదితర వివరాలను తమకు రిపోర్ట్ పంపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. కుటుంబ వైద్యుని విధానం కింద సచివాలయాల్లో డాక్టర్ల ఫోన్ నెంబర్లు, పేర్లు ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం బాగా ఇస్తారన్న నమ్మకం ప్రజలకు కల్పించాలన్నారు. వైద్యులు, వైద్యసిబ్బంది సమయానికి విదులకు వెళ్ళి నియోజకవర్గాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. స్త్రీ శిశుసంక్షేమ శాఖ, వ్యవసాయం, పండ్లతోటల పెంపకంపై సమీక్షించారు. గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. రాయితీతో రైతులకు బిందు తుంపర్ల సేద్యంకు సంబంధించి పరికరాలను అందజేయాలన్నారు. పిఎస్‌సి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చేసిన పనులకు ఎప్పటికప్పుడు బిల్లులను అపులోడ్ చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజలు విన్నవించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఉపాధిహామీ పథకం కింద పనిదినాలు పెంచి పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసినపుడే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయన్నారు. మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాలకు సంబంధించిన అధికారులతో ప్రతి సంక్షేమ పథకాల గురించి సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేసి మంచిపేరు తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో ప్రతి కుంటుంబ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్‌ఖాన్, మూడు నియోజకవర్గాలకు చెందిన వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మూడు నియోజకవర్గాలతో సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పనులు వేగవంతానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

# ఎన్నికల ముందా? ప్రగతి సమీక్షలు

### నాలుగున్నరేళ్లు అభివృద్ధిపై దృష్టి ఏది?

### ఇంతకాలం చేయలేని అభివృద్ధి ఆరు నెలల్లో చేస్తారా?

రాజంపేట అర్బన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ల సంవత్సరాలు కావస్తోంది. ఇంతకాలం అభివృద్ధి నామమాత్రమేనని చెప్పవచ్చు. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా జరగాల్సి ఉండగా జగన్ సర్కార్ అభివృద్ధిని విస్మరించింది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు కరవై పార్టీ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది. నాడు నేడు పనులు మినహా మిగతా అభివృద్ధి పడకేసింది. రాష్ట్రంలో సంక్షేమ పథకాలపై మాత్రమే ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఫలితంగా అభివృద్ధి పనులకు నిధుల కొరత సమస్యగా మారింది. గ్రామ పంచాయతిల్లో నాలుగన్నర సంవత్సరాల్లో నిధుల మళ్లింపుతో అభివృద్ధి ఆగిపోయింది. గతంలో ప్రతియేటా ఉపాదిహామి పథకం ద్వారా గ్రామాల్లో సిమెంటు రోడ్ల పనులు జరిగేవి. ప్రతి పంచాయతిలో ఉపాది పనుల వల్ల పార్టీ నాయకులకు ఉపాది దొరికేది. అయితే జగన్ హయాంలో ఉపాది నిధులన్ని దాదాపు నాడు నేడు పథకాలకు మళ్లించడంతో పార్టీ నాయకులకు శాపమైంది. అంతేగాకుండా పంచాయతిరాజ్‌శాఖ, ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ నీటిపారుదల శాఖలలో అభివృద్ధి పనులు కూడా నేతలకు ఆదాయవనరుగా ఉండేది. అయితే నిధుల కొరతతో ఆ శాఖలకు కూడా నిధుల కేటాయింపు నామమాత్రమైంది. అరకొరగా జరిగిన పనులు కూడా బిల్లులు రాకపోవడంతో పార్టీ నేతలు, కాంట్రాక్టర్‌లు అష్టకష్టాలు పడుతున్నారు. సిఎం హామీలకే దిక్కులేని పరిస్థితి నెలకొంది. ఉదాహరణకు రాజంపేట నియోజకవర్గానికే తలమానికమైన అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయిన తర్వాత పునర్నిర్మాణం పనులు ప్రారంభించేందుకే 2 సంవత్సరాలు పట్టిందంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించవచ్చు. 2021 వరదల్లో అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి రాజంపేట మండలంలోని పులపత్తూరు, రామచంద్రాపురం, తొగురుపేట, మందపల్లె, గుండ్లూరు గ్రామాల్లో వందలాది ఇళ్లు నేలమట్టమయ్యాయి. వరద బాధిత గ్రామాలకు ఇళ్ల నిర్మాణం ప్రారంభించేందుకు సిఎం 6 నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామి కార్యరూపదందాల్చి గృహనిర్మాణశాఖకు అనుమతి లభించేందుకు ఒకటిన్నర సంవత్సరం పట్టింది. అది కూడా ఒక్క పులపత్తూరు గ్రామంలోనే ఇళ్ల నిర్మాణం పనులు 50 శాతం వరకు కొలిక్కి వచ్చాయి. మరో వరద బాధిత గ్రామమైన తొగురుపేటలో ఇళ్ల నిర్మాణం పనులకు ఈనెల 20న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు భూమిపూజ చేశారు. తొరుగుపేటతో పాటు మిగతా వరదబాధిత గ్రామాల్లో ఎప్పుడు పనులు ప్రారంభిస్తారో ఎప్పుడు పనులు పూర్తవుతాయో తెలియని పరిస్థితి. ఇకపోతే ఉద్యానవన పంటలైన అరటి, బొప్పాయ, మామిడి తోటలు ప్రకృతి వైపరీత్యాలతో సుమారు 1500 ఎకరాల పైబడి 2 నియోజకవర్గాల్లో పంటనష్టం జరిగింది. సర్వే పూర్తయి నెలలు గడుస్తున్నా ఇంతవరకు పరిహారం జాడలేదు. రాజంపేట మున్సిపాలిటి సమగ్ర అభివృద్ధికి వంద కోట్ల నిధులు మంజూరు చేసేందుకు గత యేడాది ఏప్రిల్ 14న ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఇంతవరకు నిధుల కేటాయింపు జరగలేదు. అదిగో వస్తాయి.. ఇదిగో వస్తాయి అంటున్నారే తప్ప వచ్చిన దాఖలాలు లేవు. అన్నమయ య ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపే లేదు. గ్రామ పంచాయతిల నిధులు మళ్లించిన తర్వాత ఎప్పుడు ఆ నిధులు పంచాయతిలకు జమ అవుతాయో తెలియని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో ఏ మేరకు అభివృద్ధి జరిగిందో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సమీక్ష ఏమని నిర్వహిస్తారో వేచి చూడాల్సిందే. ఇకపోతే ఎన్నికలకు 6 నెలలు గడువు ఉన్న నేపథ్యంలో ఈ తక్కువ సమయంలో ఏ మేరకు నియోజకవర్గాలకు నిధులు మంజూరు చేస్తారో శాసనసభ్యుల అభివృద్ధి ప్రతిపాదనలపై ఎంతమాత్రం స్పందిస్తారో, నిధులు మంజూరు చేస్తారో ఇన్‌ఛార్జి మంత్రి సమీక్ష సమావేశంలో స్పష్టం కానుంది.

# ప్రతి పేదవాడు బాగుపడాలన్నదే జగనన్న ప్రభుత్వ ధ్యేయం

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష



కడప కార్పొరేషన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ప్రతి పేద కుటుంబం నిన్నటికంటే నేడు, నేటికంటే రేపు బాగుండేలా నవరత్నాలతో నవ శకానికి నాంది పలికి, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పని చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా..22/2 వ డివిజన్ రాజారెడ్డి వీధి సచివాలయం-2 లోని రాజారెడ్డి వీధి వద్ద గల పలు ప్రాంతాలలో పర్యటన. స్థానిక 22/2 వ డివిజన్ మారుతీ నగర్ లో పలు ప్రాంతాలను సందర్శించారు. మంగళవారం స్థానిక 27/2 డివిజన్ కార్పొరేటర్ రామచంద్రయ్య ఇంఛార్జి ఆధ్వర్యంలో మారుతీ నగర్ సచివాలయం-2 పరిధిలోని రాజారెడ్డి వీధి ప్రాంతంలోని రామాలయం వీధి నుండి పలు వీధులు, ప్రాంతాలలో గడప గడపకూ మన ప్రభుత్వం'' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తొలుత రామాలయం వీధి వద్ద నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ప్రారంభించారు. అలాగే 22/2 డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ రామచంద్రయ్య ఇంచార్జి గడప గడపకూ మన ప్రభుత్వం'' కార్యక్రమం పూలమాలలు వేసి, బాణసంచాతో స్వాగతం పలికి ఘనంగా నిర్వహించినందులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అభినందించారు. 106 వ రోజైన గడప గడపకు మన ప్రభుత్వం'' కార్యక్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి కి అభిమా నులు, నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఏదో ఒక పథకం ద్వారా ప్రతి గడపకు లబ్ది చేకూరిందని ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ రామచంద్రయ్య ఇంఛార్జి, సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, మార్కెట్ యార్డు ఛైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, వైస్ ఛైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, బాల స్వామి రెడ్డి, బండి ప్రసాద్, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, జయచంద్రా ఎడ్డీ, హాజరత్ పీరాన్ మున్నా, పవర్ అల్తాఫ్, అహమ్మద్, సస్తం అంజి, నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, మూలే సరస్వతి, మరియలు, మున్సిపల్ డి ఈ శ్రీనివాసరావు, నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో నాడు నేడు పెండింగ్ పనులను పూర్తి చేయాలి

### విద్యాశాఖ అనుబంధ శాఖల అధికారుల సమీక్షలో కలెక్టర్ విజయరామరాజు

కడప, ఆగస్టు 22 ప్రభాతవార్త

జిల్లాలో నాడు-నేడు ద్వారా రెండవ దశలో చేపట్టిన పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి పనులను.. పెండింగ్ లేకుండా తక్షణమే పూర్తి చేయాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో.. అన్ని పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల ఆరోగ్యం, మనబడి "నాడు నేడు" ఫేస్-2 పనుల పురోగతిపై.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, ఐసీడీఎస్ పీడి శ్రీలక్ష్మి లతో కలిసి.. విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ దశ నాడు-నేడు పనులకు సంబంధించి అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్పటికే దాదాపు పూర్తి చేయడం జరిగిందని.. ఇంకనూ ఇంకనూ పెండింగ్ లోవున్న వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పేరెంట్స్ కమిటీ అకౌంట్లలో నిధులు కూడా పుష్కలంగా ఉన్నాయని.. సంబందిత నిధులను వెచ్చించి ఆయా పాఠశాలల్లో అన్ని రకాల అభివృద్ధి పనులను పెండింగ్ లేకుండా పూర్తిస్థాయిలో చేపించాలన్నారు. నాడు-నేడు పనులను.. సంబందిత ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ.. నాణ్యతలో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ఇంజనీరింగ్ అధికారులు, ఎం-ఈఓలు ప్రతి రోజు 5 పాఠశాలలను పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే సీడీపీవోలు కుడా



వరింపరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో నాడు నేడు ద్వారా అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. నిధులు ఉన్న పాఠశాలల్లో ప్రతి వారం.. 20% ఎక్స్ పెండేచర్ చూపాలన్నారు. పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలు వుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. 2023-24 అకడమిక్ క్యాలెండర్ ను ఎం.ఈ.ఓ.లు ఖచ్చితంగా అనుసరించాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలతో పాటు.. అన్ని తరగతుల ఆకాడమిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. స్కూల్ పిల్లలకు సిలబస్ ప్రకారం పాఠ్యఅంశాలు భోధిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఆరాతీయాలి. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్, మండల ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పులు ఫుల్ అభివృద్ధి నిల్

వార్త IVవ పేజీలో

## విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎం.పి. ఎమ్మెల్యే



ఖాజీపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నూతనంగా నిర్మించిన రావులపల్లె విలేజ్ క్లినిక్ చెముల్లపల్లి పంచాయతీలోని రైతు భరోసా కేంద్రాన్ని కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఎమ్మెల్యే రఘురామి రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు తిరుపాల్ రెడ్డి లతో కలిసి మంగళ వారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి పేద వానికి మెరుగైన వైద్యం అందించాలన్నదే జగనన్న లక్ష్యం అని ఆయన అన్నారు. ప్రైవేటు వైద్యశాలకు దీటుగా విలేజ్ క్లినిక్ లు రూపుదిద్దుకుంటున్నాయని ఆయన అన్నారు హెల్త్ క్లినిక్ లో అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేసేందుకు పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విలేజ్ క్లినిక్ లల్లో సిబ్బందిని నియమించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని సచివాలయాల్లో సమస్యల పరిష్కారానికి నిధులు కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్యే రఘురామి రెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని అన్ని వర్గాల ప్రజలు పేర్కొంటున్నారన్నారు. విపక్షాలు అభివృద్ధి జరగడం లేదని బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ప్రతి సచివాలయంలో అన్ని రకాల భవనాలను ఏర్పాటు చేసి, రోడ్ల పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థతో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. మైదుకూరు వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు అందుబాటులోకి వచ్చినప్పటి నుండి ఎరువులు, మందులు, గిట్టుబాటు ధర సులభంగా అందుతుందన్నారు. రైతులు బాగుండాలనే ఉద్దేశ్యంతో సిఎం జగన్ సచివాలయాలలోనే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కడే ఎరువులు విత్తనాలు, రైతులకు కావలసిన వివరాలు సచివాలయం పరిధిలోనే జరిగే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీ ఐఐసీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, రావులపల్లే సర్పంచ్ పైడేల శివరామిరెడ్డి, ఎంపీటీసీ కనపర్తి సుబ్బారెడ్డి, రావులపల్లె వైసిపి నాయకులు తుమ్మల అశోక్ కుమార్ రెడ్డి, పోలు నారాయణరెడ్డి, పుత్తా వెంకటేశ్వర్ రెడ్డి, మద్దిక నాగేశ్వర్ రెడ్డి, దుంపలగట్టు వైసిపి నాయకులు తవ్వా సుధీర్ రెడ్డి, మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పాత సామాన్ల గోడౌన్‌లో అగ్నిప్రమాదం



కడప క్రైం, ఆగస్టు 22, ప్రభాతవార్త:

కడప నగరం మద్రాస్ రోడ్డు, మారుతీ సుజుకి షోరూం ఎదురుగా గల పాత సామాన్ల గోడౌను మంగళవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదానికి గురైంది. సమాచారం అందుకున్న కడప అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదం ఎక్కువ మొత్తంలో ఉండడం వల్ల పక్కనే ఉన్న కమలాపురం, మైదుకూరు, వేంపల్లె అగ్నిమాపక వాహనాలను కూడా తెప్పించి ప్రమాదాన్ని పూర్తిగా నివారించడం జరిగింది. ఈ ప్రమాదంలో రూ.కోటిన్నర ఆస్తి నష్టం జరిగినట్లు యజమాని తెలిపారు. ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ ద్వారా ప్రమాదం జరిగిఉండవచ్చని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి తెలిపారు.

# మహిళను అంతం చేసిన కిరాతకునికి ఉరిశిక్ష





తంబళ్లపల్లె / రాయచోటి, ఆగస్టు 22, ప్రభాతవార్త: 123

సభ్య సమాజంలో మహిళా లోకం తలదించుకునేలా ఓ కిరాతకుడు తల్లి, కూతుర్లను హతమార్చి మరో కుమార్తెపై అత్యాచారం చేసిన మానవ మృగానికి చిత్తూరు ఏడీజే కోర్టు ఉరి శిక్ష విధించిన సంఘటన అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె మండలంలో వెలుగు చూసింది. మండలంలోని గంగిరెడ్డిపల్లె పంచాయతీకి చెందిన సయ్యద్ మౌలాలి(48) చేపలు పట్టి విక్రయించేవాడు. 2020 అక్టోబరులో మౌలాలి తన గ్రామానికి సమీపంలోని పొలాల్లో కాపురం ఉంటున్న తల్లీ, కూతుర్లు గంగులమ్మ, సరళమ్మలతో చనువు పెంచుకొని ఇరువురితో అక్రమ సంబంధం కొనసాగించేవాడు. ఈ విషయం బయటకు రావడంతో మనస్పర్థలు వచ్చి ఇరువురిని చంపడానికి మౌలాలి పథకం రచించాడు. ఈ కోవలో తల్లీ కూతుళ్లను రెండు రోజుల వ్యవధిలో గొంతు నులిమి హతమార్చి ఓ గోనెసంచిలో భద్రపరిచి అనంతరం గ్రామ సమీపంలోని గంగ చెరువులో మృతదేహాల సంచిని పడేశాడు. ఈ తల్లీ కూతుళ్లతో పాటు పదహారేళ్ల మనవరాలు ఇంటి వద్ద ఉండగా మౌలాలి ఆ బాలికకు మీ అవ్వ, అమ్మ కరోనా విషయమై కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు వెళ్లారని మాయ మాటలు చెప్పి ఆ బాలికను బెంగళూరుకు తరలించాడు. అక్కడ ఓ గదిలో ఉంచి ఆ బాలికపై అత్యాచారం చేశాడు. ఎన్ని రోజులైనా గంగులమ్మ సరళమ్మల ఆచూకీ కానరాకపోవడంతో అనుమానంతో వారి బంధువులు తంబళ్లపల్లె పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు తంబళ్లపల్లె పోలీసులు 2021 జనవరి 27న మౌలాలీని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించి అసలు నిజం రాబట్టారు. ఈ జంట హత్యల నేరస్థుడిగా మౌలాలి హత్య కేసుతో పాటు ఫోక్సో కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా పూర్వాపరాలు విచారణలో రుజువు కావడంతో మౌలాలిని నిందితుడిగా నిర్ధారించి బతికున్నంత కాలం జైలు శిక్షతో పాటు రూ.10వేలు జరిమానా విధిస్తూ కోర్టు న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. అదే విధంగా మైనర్ బాలికకు రూ.5లక్షలు ఆర్థిక సాయం అందించాలని తీర్పులో కలెక్టర్‌కు న్యాయమూర్తి సూచించారు. ఈ నేపథ్యంలో జైలు శిక్ష అనుభవిస్తున్న మౌలాలి కేసు చిత్తూరు జిల్లా ఏడీజే కోర్టులో విచారణలు పూర్తయి మౌలాలి చేసిన అకృత్యానికి అతనికి జీవించే హక్కు లేదని న్యాయమూర్తి రమేష్ మంగళవారం మౌలాలికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ కేసు ప్రభుత్వం తరపున ఏపీపీ లోకనాథ్‌రెడ్డి వాదించారు. ఈ తీర్పులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



**మహిళలు, చిన్న పిల్లలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు : ఎస్పీ**

ఇటీవల కాలంలో రాష్ట్ర పోలీసు శాఖలో అమలు చేస్తున్న కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం ద్వారా బాధితులకు సత్వర న్యాయం లభిస్తుంది. మహిళలు, చిన్న పిల్లలకు సంబందించి నమోదైన కేసుల్లో తప్పనిసరిగా నిందితులకు కఠిన శిక్షలు పడేలా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాంటి వాటిని అత్యంత ముఖ్యమైన కేసులను కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం ద్వారా ఎస్పీ, డిఎస్పీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో స్వయ పర్యవేక్షణలో ప్రతి రోజు డేటూడే షెడ్యూల్ ద్వారా కోర్టులో జరుగుతున్న కేసు ట్రైల్ పురోగతిపై క్రమం తప్పకుండ సమీక్ష నిర్వహించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వ్యవస్థ ద్వారా కేసు యొక్క ట్రైల్ సమయాన్ని ఘన నీయంగా తగ్గించి స్వల్పకాల వ్యవధిలోనే తప్పు చేసిన నేరస్తులకు జీవిత ఖైదు అంతకంటే ఎక్కువ శిక్షలు పడేవిధంగా చేయడం జరుగుతుందని ఎస్పీ గంగాధర్ రావు చెప్పారు.

## బద్వేలులో బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలు



బద్వేలు అర్బన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

బద్వేల్ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో పద్మభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలువురు అభిమానులు మెగాస్టార్ చిరంజీవి గారికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో బలిజ సేవా సంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు,(డీసీ) కే, రమణ కొంకుల రాంబాబు కొర్రపాటి సురేంద్ర, పెరుగు వెంకటయ్య, ఆవులేటి శేఖర్ రాయల్ పెద్ది సుధాకర్, ఎస్వీ వెంకటసుబ్బయ్య ,చిన్ని సుబ్బారావు తో పాటు పలువురు బలిజ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వైవియూ వైస్‌చాన్సులర్‌ను కలిసిన నారాయణమూర్తి



వైవియూ, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఉన్నత విద్యారంగంలో విలువల ఆవశ్యకతను గుర్తు చేస్తూ "యూనివర్సిటీ" పేరుతో సినిమా తీశా నని అందరూ ఆదరించాలని ప్రముఖ సినీ నిర్మాత దర్శకుడు నటుడు ఆర్ నారాయణ మూర్తి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన యోగి వేమన విద్యాలయానికి వచ్చి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ చింత సుధాకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా నూతన ఉపకులపతితో మాట్లాడారు. యూనివర్సిటీ పేరుతో త్వరలో విడుదల కానున్న సినిమా మొత్తం విద్యారంగం చుట్టూ ఉంటుందని వివరించారు. సినిమా అంటే ఎంటర్టైన్మెంట్ మాత్రమే కాకుండా సమాజానికి విద్యా విలువలను, యువత సమాజ అవసరాలను తీర్చే నైపుణ్యత గల వారీగా తయారు కావాలని ఇందులో చెప్పామన్నారు. విదేశీ విద్యా విధానం, అక్కడ అక్కడి పరిశోధనలపై ఇందులో ప్రస్తావన ఉందని వివరించారు. సందేశాత్మకంగా చిత్రాన్ని రూపకల్పన చేశామని అన్నారు. విద్యా రంగాన్ని ప్రధాన అంశంగా తీసుకొని యువతను చైతన్యం చేసేలా సినిమా తీసినందుకు ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ నారాయణ మూర్తిని అభినందించారు. ప్రజల బాధ్యతలను గుర్తుచేసే చక్కటి మార్గాన్ని చూపే ఏ సినిమా అయినా ప్రజల ఆదరిస్తారని అలాంటి ఆదరణ ఈ చిత్రానికి లభించాలని నారాయణమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు. కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, వై వి యు సాంస్కృతిక విభాగ సమన్వయకర్త , డీన్ ఆచార్య తప్పెట రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. అనంతరం ఆర్.నారాయణమూర్తిని ఘనంగా సత్కరించారు.

## బీసీలకు టిడిపి పట్టణ అధ్యక్షులుగా ప్రాధాన్యత కల్పించాలి



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అధిక శాతం జనాభా గల బీసీలకు టిడిపి పట్టణ అధ్యక్షులుగా ప్రాధాన్యత కల్పించాలని బిసి ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో బీసీల అంతా కలిసి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి తో పాటు రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక బిసి ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షులు బొర్ర రామాంజనేయులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 60 శాతం పైగా బీసీలు ఉన్నారని, ప్రతిసార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తున్నారన్నారు. కానీ గత కొన్నేళ్లుగా తెలుగుదేశం పార్టీ పదవులలో బీసీలకు ప్రాధాన్యత కరువైందన్నారు. బీసీలలో మరింత రాజకీయంగా చైతన్యం కల్పించేందుకు తెలుగుదేశం పార్టీలో సముచితమైన పదవి అవసరమని గుర్తించాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మా విన్నపాన్ని పరిశీలించి పట్టణ అధ్యక్ష పదవి బీసీలకు కేటాయించాలని కోరారు. బీసీలకు ఈ అవకాశం కల్పిస్తే బీసీలలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని తెలిపారు. కావున పార్టీ అధిష్టానం పట్టణ అధ్యక్షులు నియమించడంలో సరైన నిర్ణయం తీసుకుంటారని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థిని గెలిపించేందుకు బీసీలంతా ఏకమై కష్టపడి పని చేసి ప్రొద్దుటూరులో టిడిపి జెండా ఎగరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, దేవాంగ సాధికార కమిటీ సభ్యుడు మధు, పాణ్యం సుబ్బరాయుడు, జిసి పుల్లయ్య, గిద్దలూరు మల్లికార్జున, దస్తగిరి, రామకృష్ణ, గోపవరం రమణ, సిద్దయ్య, సంటయ్య పాల సుబ్బరాయుడు మరియు బిసి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 26న పీలేరులో జాబ్ మేళా

### కలెక్టర్ గిరీష్ పి.ఎస్.



రాయచోటి, ఆగస్టు 22 ప్రభాతవార్త :

రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26న ప్రభుత్వ హై స్కూల్ ఆవరణములో మెగా జాబ్ మేళా జరుగుతుందని, నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ కోరారు కలెక్టరేట్లో మంగళవారం జాబ్ మేళా పోస్టర్ విడుదల చేశారు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళా కు హాజరై బహుళ జాతి 20 కంపెనీలు లలో ఉద్యోగాలు పొందాలని ఆయన తెలిపారు. జాబ్ మేళాలో హేటిరొ డ్రగ్స్ టెక్ మహేంద్ర అరబిందో ఫార్మా కియా మోటార్స్ ముత్తూట్ ఫైనాన్స్ ఐసిఐసిఐ బ్యాంక్ లాంటి కంపెనీలు నిరుద్యోగ యువతీ యువకులను ఇంటర్వ్యూలు నిర్వహించి తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు ఎంపిక కాబడిన అభ్యర్థులకు 11 వేల నుండి 30 వేల వరకు జీతం ఉంటుందని ఆయన తెలిపారు పదో తరగతి, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, బీటెక్ పీజీ చదివిన 18 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు కచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్ ఆధార్ కార్డ్ రెండు ఫోటోలతో హాజరు కావాలన్నారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరికృష్ణ పాల్గొన్నారు

## రోగులకు భరోసాతో కూడిన వైద్యం అందించాలి



రాయచోటి, ఆగస్టు 22 ప్రభాతవార్త :

ప్రస్తుత సమాజంలోని ప్రజలు రోగాలకు గురై ఆస్పత్రులకు వచ్చినప్పుడు భరోసాతో కూడిన వైద్యం డాక్టర్లు అందించాలని జిల్లా జాతీయ మిషన్ అధికారి డాక్టర్ లోకవర్ధన్ కోరారు రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీ యు పిహెచ్సి లో 40 మంది వైయస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న సి హెచ్ ఓ లకు ఎన్ క్వాష్ మంగళవారం నుంచి మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. .శిక్షణ ఇవ్వడానికి ఇప్పటికే ఎంపిక చేయబడిన టి.ఓ.టి లు ఇక్కడ సి.హెచ్.ఓ లకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య సేవలు అందచేయు కేంద్రాలలో జాతీయ నాణ్యత భరోసా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. పరిశుభ్రతే సగం ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలిపారు. ప్రతీ కేంద్రంలో నిర్దేశించిన స్థాయిలో నాణ్యత ప్రమాణాలు ఎలా పాటించాలి,ఏవేవి ఉండాలి,ఎలా నిర్వహించాలి,రిపోర్టింగ్ ఎలా చేయాలి, మదింపు ఎలా చేయాలి,లోపాలు ఎలా గుర్తించాలి, గుర్తించబడిన లోపాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని భర్తీ చేసుకొని రోగులకు భరోసాతో కూడిన ఆరోగ్యము పొందేలా చూడాలి అని తెలిపారు. ఈకార్యక్రమంలో టి.ఓ.టి లు ప్రభావతి రెడ్డి, నాగరాణి,రాజకుమార స్టాఫ్ నర్స్,వైద్యులు డాక్టర్ రాజశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,ఎన్.హెచ్.ఎమ్.సీనియర్ అసిస్టెంట్ గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ పరీక్ష ఫలితాల్లో మెరిసిన ఆర్యవైశ్య ఆణిముత్యం మల్లికార్జున

### మల్లికార్జునను సత్కరించిన ఆర్యవైశ్యులు



బద్వేలు అర్బన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఇటీవల విడుదలైన గ్రూప్ -1 ఫలితాలలో ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీగా కొండూరు గ్రామానికి చెందిన మెంట మల్లికార్జున నియమితులు కావడం పట్ల వారికి బద్వేల్ పట్టణంలోని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్ పిఎన్ఆర్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు మేధాహల్ భార్గవ్ కనమర్లపూటి వినోద్ పైడిమర్రి సుదర్శన్ గోంట్లా సత్యనారాయణ, తోపాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, గజమాల శాలవతో ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు ఉపాధ్యాయుడు పైడిమర్రి సురేష్ బాబు మాట్లాడుతూ చిన్న వయస్సు నుండి కష్టపడి ఎంతో ఉత్తీర్ణత సాధించి గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ లో ఉత్తీర్ణత సాధిస్తూ బద్వేల్ నియోజకవర్గం స్థాయిలో ఆర్యవైశ్యులలో గొప్ప ఆణిముత్యంగా నిలిచారన్నారు, ముఖ్యంగా నియోజకవర్గ స్థాయిలో గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో కొండూరు గ్రామానికి చెందిన మెంట మల్లికార్జున ఉత్తీర్ణత సాధించడం ఆర్యవైశ్యులకే ఎంతో గర్వకారణంగా ఉందన్నారు, విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకొని నిరుపేద ప్రజలకు చేయూతనిచ్చే లక్ష్యంలో ముందుకు పోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో గణేష్ స్టూడియో సుబ్బరాజా కొప్పరపు శ్రీనివాసులు, మదళ్ళ పల్లె రాజేష్, పైడిమర్రి నాగజ్యోతి నాగరాజా లక్ష్మీదేవి కనుమర్లపూటి అరుణ, వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ అనుమల శెట్టి సిద్దయ్య తోపాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు యువ నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటి కలెక్టర్‌గా ఎంపికైన సాయి హర్షితకు సన్మానం



ప్రొద్దుటూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :

స్థానిక శ్రీ సాయి రాజేశ్వరి కాలనీ లో వుండే శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివిన వంకం సాయి హర్షిత ఇటీవల విడుదలయిన గ్రూప్-1 ఫలితాలలో డిప్యూటీ కలెక్టర్‌గా విజయం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బయ్య, పాఠశాల ఎజియమ్ నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థి ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా సాయి హర్షిత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిర్దేశిత లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం కృషి చేయాలని ప్రతి విద్యార్థి పట్టుదలతో చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వీణాకుమారి మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థ విద్యార్థి పోటీ ప్రపంచంలో ఎదుర్కొవడానికి కావలసిన అన్ని సదుపాయాలను అందిస్తుందనటానికి సాయి హర్షిత విజయమే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ జనార్ధన్, సిబ్యాచ్ ఇంచార్జ్ విశ్వనాద్, ప్రైమరీ ఇంచార్జ్ రాజీవి తదితర ఉపాధ్యాయులు పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థిని అభినందన సన్మాన సభలో పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం

### ప్రిన్సిపాల్ పెద్దిరెడ్డి నారాయణరెడ్డి



మైదుకూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపల్ డా. నారాయణరెడ్డి అధ్యక్షతన కళాశాల విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఆర్థిక అక్షరాస్యతపైన అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఐ సిపిఎల్ కౌన్సిలర్ పి.శివ కుమార్ విద్యాలక్ష్మి పోర్టల్ ఆవశ్యకత, సౌలభ్యం గురించి వివరించారు. విదేశీ విద్యలక్ష్మి పోర్బల్ వల్ల లాబాలను మరియు జనధన్ యోజన, ఆధార్ ఆధారిత చెల్లింపులు బీమ్ యాప్. ఈ వ్యాలెట్ మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ తదితర అంశాలపై అవగాహన కల్గించారు.ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరాలు ఎలా, ఎన్ని రకాలుగా జరుగుతున్నాయి మనం ఏలా జాగ్రత్తగ ఉండాలి ఆనే అంశాల పట్ల మరియు సుకన్య సంవృద్ధి యోజన తదితర అంశాలను వివరిం చారు. అలాగే జిల్లా కేంద్రం వారు యువతకు అందిస్తున్న వివిధ వృత్తి విద్య శిక్షణ కార్యక్రమం పై అవగాహన ను కలిగించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కువైట్‌లో తూముకుంట వాసి మృతి



కువైట్‌లో మృతిచెందిన బయపరెడ్డి, బయపరెడ్డి (ఫైల్ ఫోటో

గాలివీడు, ఆగస్టు 22 ప్రభాతవార్త :

కువైట్‌లో గాలివీడు మండలం తూముకుంట పంచాయతీ కొత్తపల్లికి చెందిన కుడుముల పెద్ద బయపరెడ్డి 51 మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు . కుటుంబ సభ్యుల కథనం మేరకు బయపురెడ్డి జీవనాధారం కోసం గత కొన్ని సంవత్సరాలుగా కోవేట్ కు వెళ్లి పని చేసుకుంటూ తమ కుటుంబాన్ని పోషించే వాడని, గత రెండు సంవత్సరాల క్రితం ఇంటికి వచ్చి తిరిగి కువైట్ కు వెళ్లాడని తెలిపారు .గత శుక్రవారం యధా ప్రకారం దుకాణంలోకి డ్యూటీకి వెళ్ళాడని అక్కడ పనిచేస్తూ ఉన్నట్లుండి కింద పడిపోయాడని వెంటనే అక్కడ ఉన్నటువంటి వ్యక్తులు వైద్యశాలకు తీసుకువెళ్లారని అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు అక్కడివారు తెలిపినట్లు పేర్కొన్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు కలరు. జీవనోపాధి కోసం కువైట్ కి వెళ్లి మృత్యు రూపంలో మృతదేహం ఇండియాకు తిరిగి రానున్నడంతో కుటుంబ సభ్యులతోపాటు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతదేహం బుధవారం స్వగ్రామమైన తూముకుంటకు చేరుకుంటుందని అదే రోజు కొత్తపల్లిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో నా భూమి నాదేశం కార్యక్రమం



రామాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త :

ఆజాదీ కా అమృత మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మండలంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం నా భూమి నా దేశం' అనే కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ శ్యామలాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా భూమి నా దేశం' కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అటవీశాఖ నర్సరీ నుండి వచ్చిన మొక్కలను, తెచ్చిన పండ్ల మొక్కలను పాఠశాల ఆవరణంలో నాటారు నర్సరీ నుండి వివిధ రకాల పండ్లకు మొక్కలను తెచ్చి పాఠశాల ఆవరణంలో నాటారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్యాం సుందర్‌కు పిహెచ్‌డి ప్రధానం



బద్వేలు, ఆగస్టు 22 ప్రభాతవార్త

బద్వేల్ శ్రీ బిజివేముల వీరా రెడ్డి బి ఇడి కళాశాలలో ప్రిన్సిపల్ గా ఉద్యోగం నిర్వహిస్తున్న యు.శ్యాం సుందర్ గారికి కోయంబత్తూర్ లోని భారతియార్ విశ్వవిద్యాలయం పిహెచ్.డి ప్రధానం చేసింది. ఈయన ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో డా.గజ్జల వేమ నారాయణ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో " సైంటిఫిక్ అట్టిటూడ్ అండ్ పెర్ఫార్మెన్స్ ఇన్ రిలేషన్ టూ సర్టెన్ సైకో సోషలోజికల్ ఫ్యాక్టర్స్ ఆఫ్ స్టూడెంట్స్ అట్ స్టాండర్డ్ 9టిహెచ్ అనే అంశం పై పరిశోధన చేశారు. భారతి యార్ విశ్వవిద్యాలయం పరీక్షల నిర్వహణా అధికారులు డిగ్రీ ప్రధానం చేశారు.

## స్వామిత్వ గ్రామాలకు మ్యాపులు మంజూరు



రామాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త :

స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా తొమ్మిది గ్రామాలకు మ్యాపులు మంజూరైనట్లు ఈవోపీఆర్డి ఉషారాణి తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి కొలతలు వేసి 13వ నోటిఫికేషన్ ఇచ్చి ప్రాపర్టీ కార్డు ప్రజలకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దీనికి సంబంధించి ప్రతి కార్యదర్శి ఇంటింటికి వెళ్లి ప్రజలతో సమన్వయమై వారి ఇంటి కొలతలు చేసిన తర్వాత ప్రాపర్టీ సర్టిఫికెట్ ఇస్తామన్నారు. ఇప్పటికే గువ్వల చెరువు గ్రామంలో సర్వే పూర్తి చేసామన్నారు. మిగిలిన గ్రామాలు నీలకంఠరావు పేట. సరస్వతి పల్లి. శుద్ధమల్ల. కల్పనాయుని చెరువు. నల్లగుట్టపల్లి. చిట్లూరు. హసనాపురం. బండపల్లి. కుమ్మర పల్లె గ్రామాలకు సర్వే మ్యాప్ లు వచ్చాయని తెలిపారు. గ్రామాలలో సిబ్బంది పర్యటిస్తారన్నారు. మిగిలిన రాచపల్లి గోపగుడిపల్లి. కసిరెడ్డి గారి పల్లి గ్రామాలకు ఇంకా మ్యాపు రాలేదన్నారు. ఈ కార్యక్రమాన్ని 15, 20 రోజుల్లో కార్యదర్శులకు పూర్తి సర్వే చేయాలనీ చెప్పినట్లు ఆమె తెలిపారు.

## నిరాశ్రయుల వసతి గృహానికి టి.వి. వితరణ



బద్వేలు అర్బన్, ఆగస్టు 22 ప్రభాతవార్త :

పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహానికి మంగళవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి,వి,ఎన్ ప్రసాద్ ఎల్ఈడి టీవీని వితరణ చేయడం జరిగింది. అయితే అక్కడ వృద్ధులు కాలక్షేపం కొరకు టీవీ లేకపోవడంతో ఆరోజు ఇచ్చిన హామీ మేరకు ఈరోజు ఎల్ఈడి టీవీ వితరణ చేయడం వలన ఆశ్రమ నిర్వాహ కులు రవికుమార్ ఆర్యవైశ్య వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు సీనియర్ న్యాయ వాది పివిఎన్ ప్రసాద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బాలస్వామి కన్నయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా సర్వీసును క్రమబద్ధీకరించాలి

### ఒంటేరు శ్రీనివాసులు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగుల సర్వీసును ఎటువంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. విద్యాశాఖ పరిధిలోని కేజీబీవీ, గురుకుల పాఠశాలలు, వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకులను ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం క్రమబద్ధీకరించాలన్నారు.ఒడిశా రాష్ట్రంలో ఎలాంటి షరతులు లేకుండా ఆ రాష్ట్రంలోని ఒప్పంద ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించిన విధంగా మన రాష్ట్రంలో కూడా ఒప్పంద ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలన్నారు. అదేవిధంగా వివిధ శాఖలలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న పొరుగు సేవల వారిని కాంట్రాక్టు పరిధిలోకి తీసుకొచ్చి రెండేళ్ల ప్రొబేషన్ పూర్తయిన తర్వాత వారిని కూడా క్రమబద్ధీకరించాలని ఆయన సూచించారు.

## డైల్ యువర్ డియం కార్యక్రమం

మైదుకూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :

డైల్ యువర్ డియం కార్యక్రమం 24వతేది ఉదయం11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించునని కావునా ప్రజల యొక్క సలహాలు - సందేశాలు 99592 25781అను నెంబర్ కు ఫోన్ ద్వారా తెలియచేయాలని మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు.

## ఏపీ ఎన్జీవోల సభను విజయవంతానికి కృషి చేసిన వారికి అభినందనలు



మైదుకూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :

మైదుకూరు నియోజకవర్గం నుంచి ఏపీ ఎన్జీవోల సభకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఏపీ ఎన్జీవోల కార్యదర్శి మాచునూరు రాఘవయ్య అభినందనలు తెలిపారు. మంగళవారం విజయవాడలో జరిగిన ఏపీఎన్జీవోల 21వ రాష్ట్ర మహాసభలకు మైదుకూరు తాలూకా ఏపియన్జీవో అధ్యక్షులు జి. చంద్రమౌళి, కార్యదర్శి మాచనూరు రాఘవయ్యల ఆధ్వర్యంలో 50 మంది ఏపిఎన్జీవో సభ్యులు విజయవాడకు తరలి వెళ్లడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వం ఎంతో సానుకూలంగా ఉందని, వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ముందు ఉంటుందని ఉద్యోగులకు తెలియజేశారు. అలాగే ఉద్యోగులకు దసరా పండుగకు ఒక డిఏ విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఏపియన్జీవో అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె.వి. శివారెడ్డిని మైదుకూరు నాయకులు కలిసి సమస్యలు విన్నవించారు ఛలో విజయవాడ కార్యక్రమంలో కడప జిల్లా ఏపియన్జీవో అధ్యక్షులు బి. శ్రీనివాసులు, కార్యదర్శి డి. రవికుమార్ తో పాటు భారీగా జిల్లానుండి సభ్యులు హాజరయ్యారు. మైదుకూరు తాలూకా అధ్యక్షులు గజ్జల చంద్రమౌళి, కార్యదర్శి మాచనూరు రాఘవయ్య, కోశాధికారి లక్కినేని బాబు, ఉపాధ్యక్షులు రాజన్న, పెంచల్ రెడ్డి, మైదుకూరు తాలూకా లోని దువ్వూరు, బి.మఠం, ఖాజీపేట మైదుకూరు మండలాలలోని సభ్యులు పాల్గొని మహాసభలను విజయవంతం చేశారని కార్యదర్శి మాచనూరు రాఘవయ్య తెలియజేశారు.

## రక్తదాన శిబిరం



వీరబల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త :

మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజును పురస్కరించుకొని మండలంలోని సానేపాయిలో రాజంపేట చిరంజీవి యువత అధ్యక్షుడు గుగ్గిళ్ళ. నాగార్జున ఆధ్వర్యంలో హీబా బ్లడ్ ఆర్గనైజేషన్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట జనసేన యువనాయకులు అతిగారి దినేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినీలాకాశంలో ధృవతారగా వెలుగొందుతున్న మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అందులోనూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రక్తదానం అంటే ఒక ప్రాణాన్ని బ్రతికించడమేనని అలాంటి కార్యక్రమాలను మెగాస్టార్ పుట్టినరోజు చేయడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ సందర్భంగా శివ బ్లడ్ ఆర్గనైజేషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన ప్రతి ఒక్క మెగాస్టార్ అభిమానికి మరియు జనసైనికులకి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో, రాయచోటి, సుండుపల్లి, రాజంపేట మెగాస్టార్ అబిమానులు జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



మైదుకూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :

మైదుకూరు రాయల్ కూడలి లో చిరంజీవి అభిమాన సంఘ అధ్యక్షుడు గోశెట్టి రామ గోవింద్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిరంజీవి జన్మదిన సందర్భంగా మెగా అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిరంజీవి చేసిన సేవలను కొనియాడారు. కరోనా కష్టకాలంలో సినిమా 24 విభాగాలలో కార్మికులకు చేసిన సేవాసహాయాలను గుర్తు చేసుకున్నారు. మిగిలిన సినీ హీరో అభిమానులతో స్నేహంగా ఉండాలని కోరుకున్నారు. కష్టంలో ఉన్న వారిని చిరంజీవి ఏ విధంగా అయితే సహాయపడతారో అదేవిధంగా ఎల్లప్పుడూ అందరికీ సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మిలిటరీ మాజీ కల్నల్ కందనూరు గోపి, బిజెపి నియోజకవర్గ కార్యదర్శి మాచనూరు సుబ్బరాయుడు, మాధవరాయస్వామి ఆలయ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు, ప్రముఖ వైద్యులు బద్వేలి సుబ్బరాయుడు, ప్రముఖ న్యాయవాది కామనూరు శ్రీనివాసులు, మరియు జనసేన నాయకుడు చిలుంగారి కృష్ణమూర్తి చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన మెగా అభిమానులు



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక జిల్లా ఆసుపత్రిలో మెగాస్టార్ అభిమానులు రక్తదానము చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ ప్రసన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరంజీవి అభిమానులు రక్తదానం చేయడం చాల గొప్ప విషయం అని చెప్పారు. అలాగే కేక్ కటింగ్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు రామారావు,షరీఫ్ టైర్స్,చంద్రధర్, మణి, జీలన్ బాష, సాగర్, రాము, అంజి,బాబూరావు, శ్రవణ్,చెన్నరంగ,ఖాదర్ వల్లి, ఇమామ్, బాబు రావు,చెన్న రవి,రాజు, పల్లా రఘు,శంకర్ పాల్గొన్నారు.

## కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డిని అభినందించిన ఎంపి వై.ఎస్. అవినాష్ రెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

కొత్తపల్లి పంచాయతీ 13వ వార్డు స్థానానికి జరిగిన ఎన్నికల్లో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తనయుడు కొని రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అఖండ విజయం సాధించడంపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శభాష్ అంటూ హర్షవర్ధన్ రెడ్డిని భుజం తట్టి అభినందించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికల్లో ప్రచార సరళి, పోలింగ్, విజయం సాధించిన తీరును ఎంపీ అవినాష్ రెడ్డి ఆసక్తిగా ఆలకించారు. ఖాజీపేట మండలంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉన్న ఎంపీని శివచంద్రారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. వీరితో ఎంపీ అవినాష్ రెడ్డి ఎంతో ఉత్సాహంగా, ఆప్యాయంగా మాట్లాడారు. ఆది నుంచి వైయస్ కుటుంబం వెంట నడుస్తున్న తమకు పార్టీ నుంచి, వైయస్ కుటుంబం నుంచి లభిస్తున్న ఆదరణ, అభిమానం, ప్రోత్సాహానికి సదా కృతజ్ఞులమై ఉంటామని కొని రెడ్డి తెలిపారు. దీనిపై ఎంపీ స్పందిస్తూ నమ్మకానికి ,విశ్వాసానికి, అంకితభావానికి మారుపేరుగా నిలిచిన కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి రాజకీయ ప్రస్థానం మరింత ఉత్సాహంగా, మరిన్ని విజయాలు సాధించే దిశగా సాగాలని ఆకాంక్షించారు.

# అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

-సీడీపీవో భారతి

కలికిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త:

వాల్మీకిపురం ప్రాజెక్టు పరిధిలో ఉన్న వాల్మీకిపురం, గుర్రంకొండ, కలికిరి మండలాల్లోని పంచాయతీల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తమరియు అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులు భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వాల్మీకిపురం సీడీపీవో ఎ.భారతి తెలిపారు. వాలల్మీకిపురం మండలంలోని చారావాండ్లపల్లెలో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు బీసీ బి, టి.సాకిరేవుపల్లి అంగన్‌వాడీ సహాయకురాలి పోస్టు బీసీ-డి, వాల్మీకిపురం-1 అంగన్‌వాడీ సహాయకురాలు ఓసీ, కలికిరి ఇందిరమ్మ కాలనీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు ఎస్సీ, రెడ్డివారిపల్లె అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు ఓసీ, ఎర్రదుద్దిపల్లె అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు ఓసీ ఈడబ్ల్యూ, తుమ్మలపేట అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు ఓసీ, సహాయకురాలు బీసీ ఏ, టి.సంద్రవారిపల్లె అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు ఓసీ, అదే విధంగా గుర్రంకొండ మండలం ఎల్లుట్ల అంగన్‌వాడీ కార్యకర్త బీసీ ఏ, గుర్రంకొండ మండలం అరిగెలవారిపల్లె అంగన్‌వాడీ సహాయకురాలి పోస్టు బీసీ డీ కేటాయించినట్లు ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్త, మరియు సహాయకురాలి పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 1.7.2023 నాటికి 21 సంవత్సరాలు పూర్తయి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు అదే గ్రామాకి కోడలై ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు దరఖాస్తుతో పాటు పదో తరగతి మార్కులిస్టు, టీసీ, ఆధార్‌కార్డు, నివాస ధృవపత్రం, కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలన్నారు. జిరాక్స్‌పై కలర్ ఫొటో అంటించి గజిటెడ్ అధికారితో అటెస్టెడ్ చేయించాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు ఈనెల 31వ తేదీ లోపు వాల్మీకిపురం ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

# సర్పంచ్ చొరవతో గడీ ప్రజలకు నెరవేరిన కల



కలికిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త:

మండలంలోని పల్లఓలు పంచాయతీ గడీ గ్రామంలో గత దశాబ్దాలుగా నెలకొని ఉన్న విద్యుత్తు సమస్య స్థానిక సర్పంచ్ ఆయేషా చొరవతో ఎట్టకేలకు నెరవేరడంతో ముస్లిం మైనార్టీ సోదరులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గడి గ్రామంలో ముస్లిం మైనార్టీల కబరస్తాలో విద్యుత్తు లైట్లు లేక ఎవరైనా మృతి చెందితే దహనక్రియలు చేసేందుకు ముస్లిం సోదరులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను గమనించిన స్థానిక సర్పంచ్ బీబీ ఆయేషా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసి లైట్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించడంతో అధికారులు విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేశారు. లైట్లు ఏర్పాటు చేయడంతో సమస్య పరిష్కారమైంది. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇస్తిక్, జునైద్, చాంద్ బాషా, సత్తార్, హసన్‌సా, సమీవుల్లా, నూరూ, బాబ్జీ, పలువురు పాల్గొన్నారు.

# 25న పోలతల క్షేత్రంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం

పెండ్లిమర్రి, ఆగస్టు 22, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం గంగనపల్లె పంచాయతీ పొలతల మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 25న శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వహణ అధికారి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రత పూజలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 7 గంటలకు గణపతి పూజ ఉంటాయన్నారు. పలు పూజా కార్యక్రమాలకు ఉచితంగా వస్తు సామగ్రి అందజేయడం జరుగుతుందన్నారు.

# విజన్ బిల్డింగ్‌తో మహిళా సంఘాల బలోపేతం

– డీపీఎం లక్ష్మీప్రసాద్‌రెడ్డి

తంబళ్లపల్లె, ఆగస్టు 22, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని మహిళా సంఘాల బలోపేతానికి విజన్ బిల్డింగ్ కార్యక్రమం మహిళలకు రక్షణ కవచంగా నిలుస్తుందని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా సంఘాల సమీక్షలో డీపీఎం మాట్లాడుతూ ఈ విజన్ బిల్డింగ్ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల వ్యక్తి గత అభివృద్ధి, ఆర్థిక పరిపుష్టి, విద్య, ఆరోగ్యం, నైపుణ్యంతో కుటుంబంలోని సభ్యురాలు అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. ప్రతి మహిళా కుటుంబం ఏడాదికి రూ.6లక్షల సంపాదనే లక్ష్యంగా ఈ విజన్ బిల్డింగ్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రతి మహిళా తన కుటుంబం సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ మిషన్ బిల్డింగ్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు బద్రీ, భవానీ, శంకర్, ఆదిలక్ష్మి, అంషీరా బేగం, మండల సమాఖ్య అధ్యక్షురాలు కొటాల కుమారి, వీవో సభ్యులు సంఘమిత్రలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సిపిఐ బస్సుయాత్ర

మదనపల్లె, ఆగస్టు 22 ప్రభాతవార్త :



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ బస్సు యాత్ర చేపడుతున్నట్లు జిల్లా కార్యదర్శి పిఎల్.నరసింహులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎస్‌టియూ కార్యాలయంలో బస్సుయాత్రకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడాలని సిపిఐ ఆధ్వర్యంలో గత 7నుంచి విశాఖపట్టణం నుంచి బస్సుయాత్ర ప్రారంభమైందన్నారు. సెప్టెంబర్ 6న మదనపల్లెకు బస్సుయాత్ర రాబోతుందన్నారు. కేంద్రంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. మదనపల్లెలో జరిగే బస్సుయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రిష్ణప్ప, సాంబశివ, శ్రీనివాసగౌడ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగులచవితి పూజలు



రామసముద్రం, ఆగస్టు 22 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని నాగులచవితి పండుగ ఘనంగా నిర్వహించారు. స్థానిక మహిళలు పుట్టకు పూజలు చేసి పాలు పోసారు. శ్రావణమాసం శుద్ధ చవితి పర్వదినం సందర్భంగా మహిళలు వేకువజామున ఉపవాసదీక్షలతో నాగులపుటకు పాలుపోసి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ పర్వదినాన్ని హిందువులు పురాతన సాంప్రదాయంగా బావించి జరుపుకొంటున్నారు. మండలంలోని చెంబకూరు రామసముద్రంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

# ఏజెన్సీ ద్వారానే మధ్యాహ్నం భోజనం చేయాలి

ఏఐటియుసి నాయకులు డిమాండ్



మదనపల్లె, ఆగస్టు 22 ప్రభాతవార్త :

పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రమీలమ్మ ఏజెన్సీ ద్వారానే మధ్యాహ్న భోజనం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటియుసి కార్యాలయంలో మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమీలమ్మ ఏజెన్సీ ద్వారా వంట చేయుటకు సరోజను వంట హెల్పర్‌గా పెట్టుకోవడం జరిగిందన్నారు. ప్రమీలమ్మ, సరోజమ్మల మధ్య మనస్పార్థం రావడంతో సరోజమ్మను వంట చేసేందుకు హెల్పర్ వద్దని చెప్పడం జరిగిందని 2018నుంచి వీరు మధ్యాహ్న భోజనం చేస్తున్నారన్నారు. ఆగస్టు 1నుంచి ప్రధానోపాద్యాయులు మధ్యాహ్న భోజనం తయారు చేయవద్దని ఆపేయడం జరిగిందన్నారు. జిల్లావిద్యాశాఖ అధికారులు వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డప్ప, యూనియన్ నాయకురాలు ప్రమీల, రెడ్డమ్మ, రెడ్డిరాణి, రామక్క, అనసూయ పాల్గొన్నారు.

# మంత్రికి మార్కెట్‌యార్డులో ఘన స్వాగతం



మదనపల్లె, ఆగస్టు 22 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్‌శాఖా మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డికి మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మార్కెట్‌యార్డు ఛైర్మెన్ తట్టిశారదమ్మ, డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డిలు మంగళవారం సాయంత్రం మార్కెట్‌యార్డులో మంత్రికి పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఆయనతో పాటు మార్కెట్‌యార్డు వైస్‌ఛైర్మెన్ వెంకటరమణ, మున్సిపల్‌వైస్ ఛైర్మెన్ నూర్‌అజాంలు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం రైతులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు సెక్రటరీ అభిలాష్, అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమమే లక్ష్యం

మదనపల్లె, ఆగస్టు 22 ప్రభాతవార్త :



గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి తెలిపారు. మంగళవారం కురవంక సచివాలయంలో సర్పంచ్ పారిశుద్ధ్యకార్మికులకు యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే గ్రామీణ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతిరోజూ కాలువలు శుభ్రం చేయడం, పారిశుద్ధ్య పనులు చేపట్టడం పట్ల కార్మికులను అభినందించారు. ఇటీవల తలనూనె, సబ్బులు, చేతిగ్లౌజులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ అఖిల్, బిల్ కలెక్టర్ ఆనంద్, సెక్రటరీ బాబామస్తాన్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నేడే కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కలికిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త:

కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన జరగనున్నట్లు ఎంపీడీవో గంగయ్య తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలన్నారు.

# మంత్రి కాకానిని కలసిన మండల వైసిపి నాయకులు

రామసముద్రం, ఆగస్టు 22 ప్రభాతవార్త :

రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మదనపల్లె పర్యటనలో భాగంగా మంగళవారం కలిసిన వైసిపి మండల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలపై వివరించారు. స్పందించిన మంత్రి గోవర్ధన్‌రెడ్డి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని మండల నాయకులకు హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు, సింగల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ నందరెడ్డి, రాధారెడ్డి, గెవెన్న, తిప్పరాజు, గంగాధర్‌నాయుడు, జీకే చంద్ర, విశ్వనాథ్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు కలిశారు.

# అధునాతన పరికరాలతో అత్యుత్తమ నాణ్యత గల శస్త్ర చికిత్స

– ఆర్థోపెడిక్ డా.సి.విద్యాసాగర్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, ఆగస్టు 22, ప్రభాతవార్త:



గత 16 సంవత్సరాల నుంచి ఎముకలు, కీళ్ల వైద్యం అందిస్తున్నామని అంత ర్జాతీయ ప్రమాణాలతో అధు నాతన పరికరాలతో అత్యు త్తమ నాణ్యత గల శస్త్ర చికిత్స అందిస్తున్నామని విద్యా సాగర్ ఆర్థోపెడిక్ అండ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్ డా.సి.విద్యాసాగర్‌రెడ్డి తెలిపారు. ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన భవనాన్ని నిర్మించి ఒక సంవత్సరం నుంచి నూతన భవనంలో వైద్య సేవలు అందిస్తున్నామని 16 సంవత్సరాల ప్రయాణంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించామని అదే విధంగా అవగాహన కల్పించామన్నారు. అవగాహన సదస్సులు, మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. 2010 నుంచి మోకాలి కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స విధానంలో ప్రత్యేక పద్ధతుల్లో అధునాతన పరికరాలతో అంతర్జా తీయ ప్రమాణాలతో శస్త్ర చికిత్స చేస్తున్నామన్నారు. ఆపరేషన్ అయిన మొదటి రోజే నడిపించడం జరుగుతుందని వంద శాతం ఖచ్చితత్వం, తక్కువ నొప్పి, త్వరితగతిన రికవరీ అవుతారన్నారు. ఎక్కువ కాలం మన్నిక కలిగే గరిష్టంగా వంగే ఇంపోర్ట్ కృత్రిమ మోకాలు అమర్చడం జరుగుతుందన్నారు. ఫాస్ట్ ట్రాక్ రికవరీ, అపార అనుభవం నిష్ణాతులైన ఫిజియోథెరపిస్ట్ బృందం ఉందన్నారు.

# యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం

యూరియా ద్రావణం పిచికారి

కేవి.పల్లె,ఆగస్టు 22ప్రభాతవార్తః

ప్రస్తుతం వేరుసెనగ పంట ఎండిపోయే స్థితికి చేరకుందని దానిని కాపాడటానికి యూరియా ద్రావణం పిచికారి చేయాలని జిల్లా రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ శ్రీకాంత్‌రెడ్డి, అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం వరి వేరుసెనగ పంటల సాగు యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుసెనగ పంట వర్షాలు లేక ఎండిపోయే పరిస్థితికి చేరుకుందన్నారు. వరిలో ఆకు నల్లి తెలుగు సోకిందన్నారు. వరిలో చీడపీడల నివారణకు మందులు పిచికారి చేయాలని తెలిపారు. తెగుళ్ల నివారణకు రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# మిట్స్‌లో జాతీయ స్థాయి సెమినార్



కురబలకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త :

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రిబుల్‌ఈ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జాతీయస్థాయి సెమినార్‌ను నిర్వహించారు. చాలెంజస్ ఇన్‌ఓల్వింగ్ సైజు వెయిట్ అండ్ ఫవర్ ఇన్‌యాన్‌యుఏవి అనే అంశంపై ఈ సెమినార్‌ను శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటి ట్రిబుల్‌ఈకు చెందిన ప్రొపెసర్ డాక్టర్ చెంగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫవర్ ఎలక్ట్రానిక్స్ ప్రస్తుతం అన్ని రంగాల్లో కీలకంగా మారిందని ఆటోమేటెడ్ మరియు సెమి ఆటోమేటెడ్ డివైజ్‌లో వాడుతున్నారని తెలిపారు. ఏరోస్పేస్, డిపెన్స్‌లో పవర్‌డ్రైవ్ నియంత్రణలో ల్యాండింగ్‌గేర్, డిపెన్స్‌వీ ఇంజన్‌సిస్టమ్స్, కంట్రోల్స్, న్యావిగేషన్, క్యాబిన్‌లైటింగ్ ఏవియానిక్స్, కమ్యూనికేషన్స్ వంటి విస్రృత శ్రేణుల అపిక్లేషన్‌కీలంగా మారిందిన ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. విద్య, పరిశ్రమలు రెండింటి నుంచి పవర్ ఎలక్ట్రానిక్ ఇటీవల వచ్చిన నూతన సాంకేతిక పురోగతిని వ్యాప్తి చేయడమే దీని ముఖ్యఉద్దేశమని తెలిపారు. దీనిపై నూతన పరిశోదన చేయాలని అన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్, విభాగాదిపతి డాక్టర్ పవన్, కన్వీనర్ డాక్టర్ అరుణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం బుక్‌లెట్స్‌ను విడుదల చేశారు.

# మంత్రి గోవర్ధన్‌రెడ్డిని కలిసిన మార్కెట్‌కమిటీ ఛైర్మెన్

మార్కెట్ పాలకమండలి మరో ఏడాది పొడిగింపు

కురబలకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యవసాయ, సహకర మార్కెటింగ్‌శాఖ, జిల్లాఇన్‌చార్జ్ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని అంగళ్ళు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ డిఆర్.ఉమాపతిరెడ్డి కలిశారు. మంగళవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రి గోవర్ధన్‌రెడ్డిని హార్సిలీహిల్స్‌లో ఛైర్మెన్ ఉమాపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అందజేసిన లేఖను మంత్రికి అందజేశారు. అంగళ్ళు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలిని మరో ఏడాదిపాటు కొనసాగిస్తూ ఉత్తర్వులు అందజేశారని ఛైర్మెన్ తెలిపారు. మార్కెట్‌యార్డు అభివృద్ధికి సిఎంఎఫ్ఎస్ కింద రుణాలు మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట వసంతరెడ్డి కలరు.

# మదనపల్లె మార్కెట్‌యార్డు అభివృద్ధికి చర్యలు

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గోవర్ధన్‌రెడ్డి



మదనపల్లె, ఆగస్టు 22 ప్రభాతవార్త :

మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌యార్డు అభివృద్ధికి ప్రత్యేకచర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ కాకాని గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మదనపల్లె మార్కెట్‌యార్డులో మంత్రి గోవర్ధన్‌రెడ్డి జిల్లా కలెక్టర్ గిరీషాపిఎస్, ఎమ్మెల్యే నవాజ్‌బాషా, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డిలతో కలసి సందర్శించారు. ఈసందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మదనపల్లె మార్కెట్‌యార్డు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ మార్కెట్‌యార్డు అభివృద్ధిలో భాగంగా ఆర్ఓప్లాంటు, షాఫింగ్‌క్లాంప్లెక్, టాయిలెట్స్‌లకు సంబంధించి రూ.కోటితో ప్రతిపాదనలు పంపాలని యార్డు అధికారులను ఆదేశించారు. మార్కెట్‌యార్డు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం టమోటా ధరలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ శారదమ్మ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, ఏపిఎండిసి ఛైర్మెన్ షమీంఅస్లాం, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నూర్‌అజాం, మార్కెటింగ్‌శాఖ ఏడి త్యాగరాజు, మార్కెట్‌యార్డు సెక్రటరీ అభిలాష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెడ్డిబాబుకు బీజీవైపీ కడప అసెంబ్లీ టికెట్ కేటాయించాలి

– బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర చేనేత అధ్యక్షుడు ఓర్సు వీర భాస్కర్



కడప వైద్యవిభాగం, ఆగస్టు 22, ప్రభాతవార్త:

వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కడప అసెంబ్లీ నియోజకవర్గ భారత చైతన్య యువజన పార్టీ టికెట్‌ను ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దుడం రెడ్డిబాబుకు కేటాయించాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఓర్సు వీర భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సమస్యల పరిష్కారానికి ఏపీ బీసీ సంక్షేమ సంఘం ద్వారా రెడ్డిబాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ రెడ్డి బాబు చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు కడప అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ కేటాయిస్తే గెలుపు ఖాయమన్నారు. విజయవాడలో పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్‌ను రెడ్డిబాబు కలిసి టికెట్ తనకు కేటాయించాలని గుర్తు చేశారని అందుకు సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మణికుమార్, మైనార్టీ విభాగం నగర అధ్యక్షులు యూసఫ్ బాషా, చేనేత కార్మికులు వెంకట్, జింకా రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు జీతాలు అందక ఇబ్బందులు

కడప వైద్యవిభాగం, ఆగస్టు 22, ప్రభాతవార్త:



బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు హైస్కూలు ప్లస్ బోధించే పీజీటీలకు గత 3 నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారని వారికి జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. వారి ఇబ్బందుల విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. బదిలీలు జరిగి మూడు నెలలు అవుతున్నా వారికి జీతాలు అందకపోవడం బాధాకరమని కావునా జీతాలు అందజేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ అవినాష్‌రెడ్డి ఉపాధ్యాయుల జీతాలు మంజూరయ్యేలా కృషి చేస్తానని మరియు మిగతా ఉపాధ్యాయ సమస్యలన్నీ పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కన్నుల పండుగగా పట్టాభిరాముడి పట్టాభిషేక మహోత్సవం

వాల్మీకిపురం,ఆగస్టు 22 ప్రభాతవార్తః



తితిదే ఆధ్వర్యంలోని స్థానిక పట్టాభిరాముడు ఆలయంలో వార్షిక పట్టాభిషేక మహోత్సవా లలో భాగంగా రెండవ రోజు మంగళవారం సీతారాముల కళ్యాణం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా జరిగింది. ఆలయంలో సుప్రభాతసేవతో కార్యక్రమాలు ప్రారంభమై తదుపరి మూలవిరాట్లకు అభిషేకం, అర్చన, తోమాలసేవ తదితర కార్యక్రమాలతో పాటు నిత్య సేవలు యధావిధిగా జరిగాయి. అనంతరం ఊంజల మండపంలో స్వామివార్లకు సుగంధ ద్రవ్య లేపనాలతో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్నపన తిరుమంజన సేవ నిర్వహించారు. తదుపరి సాయం త్రం ఆలయ ప్రాంగణంలోని ఆస్థాన మండపంలో అలంకరించిన పెండ్లి మండ పంలో విశేషాలంకరణలో ముస్తాబైన శ్రీసీతారాముల వారిని అధిరోహింప చేసి వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం నూతన వధూవరులైన సీతారాములు బంగారు హనుమంతుడి వాహనాన్ని అధిరోహించి వాల్మీకి క్షేత్రంలో తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారు రూపాన్ని దర్శించిన భక్తులు తన్మయత్వం చెందారు. నేడు శ్రీరాముడి పట్టాభిషేకం జరగ నుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, కష్ణస్వామి బట్టార్, బాషికాచార్యులు తితిదే అధికారులు భక్తులు తది తరులు

# సమాజం అభివద్ధి కోసం కలిసి పనిచేద్దాం



వాల్మీకిపురం, ఆగస్టు 22 ప్రభాతవార్తః

సమాజం అభివద్ధి కోసం మన వంతు సహకారంగా అందరం కలిసి పని చేద్దామని మానవతా స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షులు కష్ణమూర్తి అన్నారు. మానవతా సంస్థ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని సంస్థ అధ్యక్షులు పీవీ రామకష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానికంగా శాంతిర్యాలీ, మానవ హారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చింతల రామచంద్రారెడ్డి జెండా ఊపి శాంతి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సమాజంలో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఇప్పటికే స్థానిక సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు ఉచితంగా ఫ్రీజర్‌బాక్సు, శాంతిరథాలు సేవలతో పాటు పట్టణంలో సేద తీరేందుకు బల్లలు, మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టడం అభినందించ దగ్గ విషయం అన్నారు. అనంతరం సంస్థ జిల్లా అధ్యక్షులు కష్ణమూర్తి మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో మరెన్ని సేవా కార్యక్రమాలును విస్తతం చేస్తామన్నారు. అనంతరం పట్టణంలోని పురవీధుల గుండా శాంతి ర్యాలీని నిర్వహించి, స్థానిక గాంధీ సర్కిల్‌లో మానవహారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచి గంగులమ్మ, ఉప సర్పంచి కేశవరెడ్డి, నాయకులు చింతల ఆనంద్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యులు శివానందరెడ్డి, విండో అధ్యక్షులు శ్రీధర్‌రాయల్, ఆర్‌బీకే ఛైర్మన్ భాస్కర్, విశ్రాంత ఉద్యోగులు సంఘం నాయకులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పఠాన్ మస్తాన్ పార్థివ దేహానికి నివాళి

పీలేరు, ఆగస్టు 22 ప్రభాతవార్తః



కలికిరి పట్టణానికి చెందిన పఠాన్ మస్తాన్ మరణించిన విషయాన్ని తెలుసుకునితెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి వారి ఇంటి వద్ద కు వెళ్లి పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# గంగమ్మ ఆలయంలో చోరీ

రామసముద్రం, ఆగస్టు 22 ప్రభాతవార్త :

మండలంలోని నారిగానిపల్లెలోని గంగమ్మ ఆలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయ తలుపులను పగలుకొట్టి అమ్మవారి నగలు చోరి చేశారు. హుండీ ధ్వంసం చేసి దాదాపు 30వేలు నగదును దోచుకెళ్లారు. బీరువాలోని రూ.5వేలు చోరీ జరిగింది. గ్రామస్థులు కనుగొని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

– విభజన చట్టంలోని హామీలు అమలులో టీడీపీ, వైసీపీ దొందూ దొందే..

– యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్క రాజు రామారావు



కడప వైద్యవిభాగం, ఆగస్టు 22, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వాన్ని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్కరాజు రామారావు తీవ్రంగా ఆరోపించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలోని హామీలు అమలు పరచడంలో టీడీపీ, వైసీపీలు రెండూ దొందూ దొందులే అని విమర్శించారు. సీఎం జగన్ కడప పర్యటనకు వచ్చినప్పుడు స్థానిక సమస్యలు వవినకుండా నిర్బంధలు, అరెస్టులతో ఏమి సాధిస్తారని ప్రశ్నించారు. విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ముఖ్యమంత్రి సొంత జిల్లా నుంచి శంఖారావం పూరించేందుకు యూత్ కాంగ్రెస్ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సందీప్, ప్రధాన కార్యదర్శులు బొజ్జా తిరుమలేష్, సుశీల్‌కుమార్, గొల్ల పవన్‌కుమార్, రామ్‌సింగ్, ప్రవీణ్, ఖయ్యూం, ప్రొద్దుటూరు, బద్వేలు, పులివెందుల అసెంబ్లీ అధ్యక్షులు వంశీ యాదవ్, మహబూబ్ బాషా, సాయి తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అనర్హులకు ప్రభుత్వ ఫలాలపై విచారణ

పుల్లంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం టి.కమ్మపల్లె పంచాయతిలో అనర్హులకు ప్రభుత్వ ఫలాలు అనే శీర్షకన 'వార్త' వెలువడడంతో స్పందించిన అధికార యంత్రాంగం విచారణ చేపట్టింది. సోమవారం అందుకు సంబంధించిన వారందరిని ఎండిఓ కార్యాలయానికి పిలిపించి విచారించారు. అటు తర్వాత మంగళవారం టి.కమ్మపల్లె పంచాయతి చేరుకుని అక్కడి గ్రామాల్లో కూడా ప్రజలతో విచారణ చేసినట్లు ఇఓపిఆర్‌డి పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విచారణలో డిఎల్‌పిఓతో ఎంపిడిఓ పాల్గొన్నట్లు ఇఓపిఆర్‌డి పేర్కొన్నారు. రెడ్డిపల్లె సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్ వల్లే ఈ ఇబ్బందులు జరుగుతున్నాయని, గతంలో రెండు నెలల పాటు సెలవు పెట్టి వెళ్లిపొమ్మని పంపించివేశామని, మళ్లీ వచ్చి చేరాడని, పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఏవైనా వకతవకలు ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని ఇఓపిఆర్‌డి వివరించారు.

## తాగునీరు, పారిశుధ్ధంపై చర్యలు చేపట్టాలి



వేంపల్లె, ఆగస్టు 22, ప్రభాతవార్త :

వేంపల్లెలోని 13వ వార్డు పరిధిలోని శ్రీరామ్ నగర్‌లో తాగునీరు, పారిశుధ్యంపై చర్యలు చేపట్టాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటరు రహంతుల్లా కోరా రు. మంగళవారం ఈ ప్రాంత ప్రజలతో కలిసి పంచాయతీ ఈవో సుబ్బారెడ్డికి ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్ల నుండి ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, ఈ విషయమై గత ఈవోల దృష్టికి తీసుకువెళ్లా మన్నారు. అప్పుడు, ఇప్పుడు అని కాలయాపన చేశారన్నారు. ముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రాంతంలో ప్రజలకు పాపఘ్ని నది నుండి తాగునీరు అందించలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పాపఘ్ని నదీజలాల నుండి వేంపల్లె ప్రజలకు తాగునీరు అందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ సహాయ కన్వీనరు దాదాపీర్, నాయకులు గౌస్, వార్డు

## హాస్టల్ విద్యార్థులకు అన్నంపెట్టలేని అధ్వాన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం

వేంపల్లె, ఆగస్టు 22, ప్రభాతవార్త :



హాస్టల్ విద్యార్థులకు అన్నంపెట్టలేని అధ్వాన ప్రభుత్వంగా జగన్ ప్రభుత్వం తయారు కావడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మోడల్ పాఠశాలలకు అనుబంధంగా ఉన్న బాలికల హాస్టళ్లకు గత మూడు నెలలుగా బియ్యం సరఫరా లేనందున హాస్టళ్ల వార్డెన్లు విద్యార్థినులకు అన్నం పెట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్నిచోట్ల ఇళ్లకు పంపించి డే స్కాలర్లుగా రావాలని సూచిస్తున్నారని తెలిపారు. జగన్ పాలనలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం అయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతున్నాయి. 3, 4, 5తరగతులను హైస్కూల్ విద్యలో కలిపినందున 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 641286మంది విద్యార్థుల సంఖ్య తగ్గింది. 180 డిగ్రీ కళాశాలలు మూతబడ్డాయన్నారు. కొన్ని పాఠశాలలు మాదకద్రవ్య నిలయాలయ్యాయని తెలిపారు. సకాలంలో పీఆర్సీ అమలు చేస్తాం.. సీపీఎస్ రద్దు చేస్తాం.. పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తాం.. కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేస్తాం.. ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం కల్పిస్తాం.. అని గత ఎన్నికలమేనిఫెస్టోలో పేర్కొని ఉద్యోగులను నమ్మించి ఓట్లు పొంది అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించడమే కాకుండా ఉద్యోగులను అవమానించింది వైకాపా అన్నారు. ఇప్పుడు మళ్లీ ఎన్నికల ముందు ఉద్యోగ సంఘాల ఓట్ల కోసం వైకాపా మళ్లీ డ్రామాలు ఆడుతోందని విరుచుకుపడ్డారు.

## గంగజాతరలో పంజం



రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట గంగజాతరలో అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. అనంరం ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గంగమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామస్థులు పంజం సుకుమార్‌రెడ్డిని పూలమాలలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, బుదుగుంటపల్లె సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, శివారెడ్డి, రాజారెడ్డి, సూరి, రాఘవరాజపురం సర్పంచ్ ఆర్వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫలితాల్లో 570 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 75 మందికి పైగా 9.జిపిఎ ఫలితాలు ప్రతిభ చూపారని కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. యోగివేమన యూనివర్శిటి డిగ్రీ 5, 4, 2 సెమిష్టర్ ఫలితాలను ప్రకటించగా ఈ ఫలితాల్లో సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో అన్ని గ్రూపుల్లో అత్యధిక మార్కులు సాధించినట్లు పెంచలయ్య తెలిపారు. బిఎస్‌సి, ఎంఎస్‌సి నందు సుప్రజ, నిఖిత జిపిఎతో ప్రథమస్థానంలోను, తదితర ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థినులు విశేష ప్రతిభను కనబరచారన్నారు. తమ కళాశాల ఫలితాలకు, క్రమశిక్షణకు పేరొందిందన్నారు. అనంతరం చక్కటి ఫలితాలు చూపిన విద్యార్థులను ఆయన అభినందించారు.

## ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు



పీలేరు,ఆగస్టు 22 ప్రభాతవార్తః

మంగళవారం ఉదయం స్తానిక మదనపల్లె రోడ్డులోని పాలశీతలీకరణ కేంద్రం ఆవరణంలో ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు షీ దివ్య యోగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పీవీఎస్ లక్ష్మీ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మాట నుంచి పాట ఉద్భవిస్తే పాటకు సంగీతం జతకలిసి కళగా రూపాంతరం చెందింది. మన ముందు తరాలవి శ్రమైన జీవనం, కష్టజీవులే ఎక్కువ మంది. రోజంతా కాయ కష్టం చేసి ఇళ్లకు చేరిన వారి అలసట తీర్చి వారికి సాంత్వన చేకూర్చే కళా రూపాలే జానపదాలుకు పల్లెల్లే పుట్టినిల్లు, పల్లె పదుచులు లయబద్దంగా పాడుకునే పాటలు, శ్రావ్యంగా ఉండి మనోల్లాసాన్ని కలిగిస్తాయి. బుర్రకథలు, హరికథలు, వీధి నాటకాలు, తోలుబొమ్మలాటలు, చెక్క భజనలు, పండరి భజనలు కోలాటాలు, జానపదాలు అనాటి పల్లె ప్రజల జీవన విధానంలోని ఆచారాలు, వ్యవహారాలు, సాంప్రదాయాలు నుంచి పుట్టినవే జానపదాలు అన్నారు. ఈజానపదకళలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉందని పిలుపునిచ్చారు. పై కార్యక్రమంలో సామాజిక వేత్త మరియు పాత్రికేయుడు జానం గంగిరెడ్డి, సామాజిక వేత్త , సీనియర్ అడ్వకేటు డాక్టర్ రాయల్ సుధాకర్ రాయలు, ఆల్ ది బెస్టు ఖాదర్‌బాషా, వీఎస్ఎన్ సిద్దార్థ విద్యాసంస్థల అదినేత్రి వద్దమూరి మాధవి, లిటిల్ ఫ్లవర్ కరెస్పాండెంట్ రమాదేవి, పగడాల శోభారాని, సచివాలయ సంక్షేమ సహాయకులు కవి వినాయకం ప్రకాష్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కనక దుర్గమ్మ గుడిలో మంగళ గౌరి వ్రతం



బద్వేలు అర్బన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

బద్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలసిన శ్రీశ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో నిజ శ్రావణమాసం మొదటి మంగళవారం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సబ్ జైల్ సూపర్డెంట్ శ్రీహరి వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ వడ్లపూడి నాగభూషణం, సుబ్బరాజు,ల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి కనకదుర్గమ్మ అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు, అనంతరం మంగళ గౌరీ వ్రతం కార్యక్రమాన్ని కనుల పండగగా నిర్వహించారు, అలాగే దుర్గమ్మ వారికి వివిధ రకాల ప్రత్యేక పూలతో చేపట్టిన అలంకారం పలువురిని ఆకట్టుకునే విధంగా నిలిచాయి, పలువురు భక్తులు మంగళ గౌరీ వ్రతం కార్యక్రమంలో పాల్గొని కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటేశ్వర్లు సతీమణి సుమ, పబ్బతి వసంత లక్ష్మి, సుధీప్తి, తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే మహిళలకు భరోసా, భద్రత, గ్యారెంటీ..



కడప వైద్యవిభాగం, ఆగస్టు 22, ప్రభాతవార్త:

చంద్రబాబుతోనే రాష్ట్రంలో మహిళలకు భద్రత, భరోసా, గ్యారెంటీ అని తెదేపా 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య అన్నారు. మంగళవారం నగరంలోని 15వ డివిజన్‌లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు ఆదేశాల మేరకు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అడుగగడుగునా మహిళలకు బ్రహ్మరథం పట్టి హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నగర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి వరదా పార్వతి యాదవ్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, 6వ డివిజన్ ఇన్‌ఛార్జి కిరణ్‌కుమార్ యాదవ్, ప్రముఖ న్యాయవాది శివశంకర్ రెడ్డి, 22వ డివిజన్ ఇన్‌ఛార్జి పి.శ్రీనివాసులు, 38వ డివిజన్ ఇన్‌ఛార్జి షేక్ ఆదిల్ బాషా, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాదెళ్ల దస్తగిరి, తెదేపా మహిళా సీనియర్ నాయకులు స్వర్ణలత, మలాన్‌బీ, ఉమాదేవి, శ్రీదేవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

### ట్రాఫిక్ ఎస్.ఐ. రఫీ



రాయచోటి, ఆగస్టు 22 ప్రభాతవార్త

మైనర్లకు వాహనాలు ఇస్తే ఖటిన చర్యలు తప్పవని రాయచోటి ట్రాఫిక్ ఎస్సై రఫీ హెచ్చరించారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని పలు ప్రాంతాలలో వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల కు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మరో సారి మైనర్లకు వాహనాలు ఇస్తే ఖటిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా రాయచోటి ట్రాఫిక్ ఎస్సై రఫీ మాట్లాడుతూ యూవత సిగ్నల్స్ తప్పించుకోవడానికి గల్లీ రోడ్లలో తిరుగుతున్నారన్నారు. సిగ్నల్స్ ఏర్పాటు చేసింది మీకోసమే మహా అయితే ఒక్క నిమిషం సిగ్నల్స్ సమయం ఉంటుంది. గల్లీ రోడ్ల నుండి వెళ్లి ప్రమాదాల గురికాకుండా ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ తో మాట్లాడిన సిగ్నల్ దగ్గర జంపింగ్ చేసిన త్రిబుల్ రైడింగ్ చేసిన ఆటోమేటిక్ గా సీసీ కెమెరాలు నమోదు అవుతుందని మరియు జరిమానా విధిస్తామన్నారు. ఈ విషయాన్ని ప్రతి వాహనదారులు గమనించి ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు.ఏలాంటి వాహన పత్రాలు లేని వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలిస్తామని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపకూడదన్నారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. హెల్మెంట్ లేకుండా, మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ జోసెఫ్, మనోహర, ఖదీర్, శేఖర్, అజీజ్, రఫీ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హరిత రాయబారులకు జీతాలు చెల్లించండి

### ఎంపిడివో హైదర్ వల్లి

రామాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హరిత రాయబారులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను సర్పంచులతో చర్చించి పంచాయతీ కార్యదర్శులు జీతాలు చెల్లించాలని ఎంపీడీవో హైదర్ వల్లి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని సచివాలయ సిబ్బంది ఉదయం 10.30 నిమిషాలకు బయోమెట్రిక్ కు హాజరు వేయాలని లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఉదయం 10. 30 గంటలకు బయోమెట్రిక్ కు గైరాహాజరైన వారిపై చర్య తీసుకుంటామన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు ప్రతి వారంలో శుక్ర, శని వారాల్లో సర్వీస్ అమౌంటు ను చలానా రూపంలో కట్టాలన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు పెండింగ్ ఉన్న వెల్ఫేర్ స్కీములు అన్నిటికీ ఈ కే వై సి ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.

## పెరుగుతున్న అసమానతలను తగ్గించాలి

### - పౌర హక్కులను కాపాడాలి
### - జాతీయ నేత వి.కృష్ణమోహన్

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 22, ప్రభాతవార్త:

పెరుగుతున్న అసమానతలను తగ్గించాలని, పౌర హక్కలను కాపాడాలని జాతీయ నేత వి.కృష్ణమోహన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు న్యాయమైన, సమ్మిళిత, పారదర్శకమైన, సమానమైన భవిష్యత్తు అందించేందుకు అన్ని ప్రజాస్వామ్య శక్తులు, ప్రజా ఉద్యమాలు, పౌర సమాజ సంస్థలు, మానవ హక్కుల పరిరక్షకులు, ప్రగతిశీల వ్యక్తుల మధ్య సంఘీభావం, ఐక్యత, బలమైన సహకారం అవసరమని వి20 ప్రజా సమ్మిట్ ఆదివారం ప్రజలు, ప్రకృతికి, సమ్మిళిత, పారదర్శక, సమాన భవిష్యత్తు, పేరుతో విడుదల చేసిన డిక్లరేషన్‌లో ప్రస్తావించిన ఏకగ్రీవంగా ఆమోదించబడిన 20 అంశాలను పరిగణలోకి తీసుకోవాలని ఆయన లేఖలో కోరారు.జీ 20 సదస్సు నిర్వహణ కోసం న్యూఢిల్లీలో వేలాది మంది పట్టణ పేదలు, అట్టడుగు వర్గాల మానవ హక్కుల ఉల్లంఘనకు దారితీస్తున్న అంశాలను రపస్తావిస్తూ పేదలను బలవంతంగా ఇళ్ల నుంచి వెళ్లగొట్టారని వారికి పునరావాసం తగిన పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలోని ఆర్థిక, ప్రకృతి సంక్షోభ సమయంలో జీ 20 భారతదేశ అధ్యక్ష పదవిని ప్రచారం చేయడానికి కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ప్రకటన రూపంలో ఖర్చు చేయడాన్ని తప్పు పట్టారు. మానవ హక్కుల రక్షణకై ప్రజాస్వామ్య శక్తుల ఐక్యత తక్షణ అవసరమని పేర్కొన్నారు.

## చిన్నారుల్లో స్ఫూర్తి నింపిన చంద్రయాన్ -3

### ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి

సంబేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



కొన్ని గంటల్లో చందమామ పైకి చేరునున్న చంద్రయాన్-3 చిన్నారులు సరికొత్త స్ఫూర్తిని నింపుతోంది. మండల కేంద్రంలోని సమ్మెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే ఐదవ తరగతి విద్యార్థులు శామ్యూల్ పాల్, ఈశ్వర్ చరణ్, ధనుష్ చంద్రయాన్ 3 ప్రతిరూపాన్ని మోడల్ తయారుచేసి పాఠశా లలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడి తాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విలీనం వలన ప్రాథమిక పాఠశాల నుండి వచ్చిన 3,4,5 తరగతుల చిన్నారులలో చిన్ననాటి నుండే సృజనాత్మక ఆలోచ నలు పెంపొందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఉన్నత పాఠశాలలో ఉన్న డిజిటల్ విద్య, సైన్స్ ప్రయోగశాల, గ్రంథాలయం, సబ్జెక్టు వారి ఉపాధ్యాయు లు, విశాలమైన మైదానం చిన్నారులలో వినూత్న ఆలోచనలు పెంపొందిం చేందుకు దోహదం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు మార్ల ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయులు శంకరయ్య ,మాబు హుస్సేన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షం కోసం శివాలయంలో పూజలు

రామాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త :



మండలంలోని సరస్వతి పల్లి గ్రామ శివార్లలో వెలసిన శివాలయంలో మంగళవారం శివునికి. అయ్యప్ప స్వామికి. గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా వారు ఉదయాన్నే భక్తి శ్రద్ధలతో ఉపవాసం లతో ఆలయం వద్దకు చేరుకొని వేద పండితుల చేత శివునికి .అయ్యప్ప స్వాములకు. వర్షం రావాలని పూజలు అభిషేకాలు, భజనలు చేశారు. తమ పంటలు సాగు చేసుకోవాలన్నా వర్షాలు లేక భూములు ఎండిపోతున్నాయని వారు దేవుని ప్రార్థించారు. గత ఏడాదిలో కురిసిన వర్షాలకు ఈ సమయానికే పంట సాగు చేసుకుని ఉన్నామని .ఈ ఏడాది ఇప్పటివరకు వర్షం పడకపోవడంతో భూములను బీడుగా చూస్తున్నామన్నారు. దేవుడు ఇప్పటికైనా కనికరించి వర్షం కురిస్తే పంట పొలాలను సంతోషంగా సాగు చేసుకుంటామని వారు దేవుని ఎదుట ప్రార్థనలు చేశారు. ఈ పూజలు. అభిషేకాల్లో చెన్నూరు బాబు. పెంచలయ్య. మెకానిక్ రమణ. గంగాధర. ఆదినారాయణ. డీలర్ పెంచలయ్య. మల్లికార్జున రెడ్డి. నాగరాజు. నరసింహులు. ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున ఆలయం చేరుకొని పూజలు ఘనంగా నిర్వహించారు.

## ఎవరికి వారే టిడిపి టికెట్ మాదేనని ప్రకటించుకోవడం తగదు

### టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి

ప్రొద్దుటూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపి టికెట్ మాకే వస్తుందని మేమే తప్పక పోటీ చేస్తామని ఎవరికి వారు ప్రకటించుకోవడం తగదని టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019లో టిడిపి ఓటమి చెందినప్పటి నుండి ఇప్పటి వరకు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పార్టీ కష్ట సమయాల్లో అండగా ఉండకుండా ఎన్నికల ముందు వచ్చి నాకే టికెట్ ప్రకటించుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధిష్టానం ప్రకటించకుండా ఆయనంతకు ఆయనే ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇటీవల ఒక ప్రైవేట్ చానల్లో ఇచ్చిన ఇంటర్వ్యూలో వరద తనపై పార్టీ అధిష్టానానికి అనుమానం వచ్చే విధంగా ఎమ్మెల్యే రాచమల్లుతో తనకు బంధుత్వం ఉందని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొనడం, వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి విజయమ్మ రాజశేఖర్ రెడ్డి అభిమానుల కార్యక్రమం హైదరాబాదులో నిర్వహిస్తే అక్కడి వెళ్లి కలిసి రావడం తిరిగి ఇప్పుడు టిడిపి టికెట్ నాకే అనడం ఆయనకే చెల్లిందన్నారు. 42 సంవత్సరాల నుంచి రాజకీ యాల్లో ఉన్నానని, 37 సంవత్సరాలుగా టిడిపి పార్టీలోనే వివిధ హొదాల్లో పని చేశానని ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడుగా కొనసాగుతున్నన్నారు. ప్రొద్దుటూరు టికెట్టు తనకే వస్తుందని వందకు లక్షసార్లు తెలిసినా పార్టీ నిబంధనలకు కట్టు బడి తాను ప్రకటించలేదన్నారు. పార్టీ టికెట్ ఇచ్చేది జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అని పలుమార్లు జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు చెప్పారని గుర్తు చేశారు. ఇప్పటికైనా టికెట్ ఆశించేవారు అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకోవాలని పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమంలో సానా విజయభాస్కర్ రెడ్డి, సిద్దయ్య, లాయర్ గుర్రప్ప,సుంకర వేణుగోపాల్, ఏసుదాసు పాల్గొన్నారు.

## పెండ్లిమర్రిలో భారతీయ కిసాన్ సంఘ్ రైతు సదస్సు




పెండ్లిమర్రి, ఆగస్టు 22, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండల కేంద్రంలో మంగళవారం భారతీయ కిసాన్ సంఘ్ రైతు సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల శాఖ అధ్యక్షులుగా గంగిరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జాతీయ నాయకులు కుమారస్వామి పాల్గొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సహదేవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, రాష్ట్ర ప్రచార ప్రముఖులు మధుసూదన్‌రెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. రైతులు చైతన్య వంతులు కావాలని, ప్రభుత్వం చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకించారు. ఈ కార్యక్రమానికి రైతులు భారీగా తరలివచ్చారు. ప్రతి రైతు చైతన్యవంతులైన భారతీయ కిసాన్ సంఘ్‌లో సభ్యులుగా ఉండాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సహదేవరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## సమస్యల పరిష్కారానికే గడప గడపకు



దువ్వూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:

గ్రామాల్లో ప్రజలకున్న సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సీఎం నిర్వహిస్తున్నారని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్ద భాకరాపురంలో గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఆయన పర్యటిస్తూ జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. కుటుంబానికి ఎంత మేరకు లబ్ధి చేకూరిందో వివరించారు. రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర పథకాలు, వైఎస్ఆర్ ఆసరా, చేయూత, 0 వడ్డీ తదితర సంక్షేమ పథకాల వల్ల లబ్ధి చేకూరిందన్నారు. జిల్లెల్ల నుంచి పెద్ద భాకరాపురం వరకు రోడ్లు వేయాలని మహిళలు కోరారు. ప్రతిపాదనలు పంపామని అనుమతులు రాగానే మొదలుపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు

పులివెందుల, ఆగస్టు 22, ప్రభాతవార్త :

కడపలోని రాయచోటి రోడ్డులో ఉన్న అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్ ద్వారా అమెజాన్ వెబ్ సర్వీస్, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే అంశంపైన వృత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎ.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 400మంది దేశవిదేశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులకు ఈనెల 21 నుండి 25వ తేదీ వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీటీఈ చీఫ్ కోఆర్డినేటరు డాక్టర్ బుద్దా చంద్రశేఖర్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ఎ.సుధాకర్‌రెడ్డి, కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి సి.వి.సుబ్బమ్మ, కన్వీనరు, కోఆర్డినేటరు ఎ.నరేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇంటెల్ సంస్థకు ఎంపికైన విద్యార్థులు

వేంపల్లె, ఆగస్టు 22, ప్రభాతవార్త :



ప్రముఖ దిగ్గజ సాఫ్ట్‌వేర్ సంస్థ ఇంటెల్ టెక్నాలజీ కంపెనీకి ఆర్.కె. వ్యాలీ ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు ఎంపికైనట్లు కసిరెడ్డి సంధ్యారాణి తెలిపారు. సోమవారం ట్రిపుల్‌ఐటీలో ఇంటెల్ కంపెనీ ఉద్యోగ ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. సీఎస్ఈ విభాగం నుండి రాజా మహేశ్వర్, సూరి, నిఖిల్, ఈసీఈ విభాగం నుండి పొల్ల రాధ, చౌహాన్‌లు ప్రాంగణ నియామకం అయ్యారు. వీరికి ఇంటర్న్‌షిప్ కాలం నుండి రూ.40వేలు వేతనం ఇవ్వనున్నారు. ఆర్జీయూకేటీ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.చెంచురెడ్డి, వైస్‌ఛాన్స్‌లర్ విజయ్‌కుమార్, ఆర్.కె.వ్యాలీ డైరెక్టరు సంధ్యారాణి, ప్లేస్‌మెంట్ అధికారులు నాగరత్న, కిషోర్, సుందర్, రవిబాబు, అధ్యాపకులు అభినందించారు.

## రత్నశేఖర్ రెడ్డి తోటను సందర్శించిన వ్యవసాయ విద్యార్థులు

పీలేరు, ఆగస్టు 22 ప్రభాతవార్తః

తిరుపతి శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో మూడవ సంవత్సరం చదివే విద్యార్థులు క్షేత్ర ప్రదర్శనలో భాగంగా పీలేరు వేపులబైలు పంచాయతీ రెడ్డివారి పల్లె గ్రామానికి చెందిన రైతు రత్నశేఖర్‌రెడ్డి తోటను సందర్శించడం జరిగింది. వ్యవసాయ సలహామండలి సభ్యులు బోదేషావలి ఆధ్వర ంలో ఎకరం పొలంలో దాదాపు 70 రకాల పండ్ల చెట్లను సుమారు 150 చెట్లను ప్రకతి వ్యవసాయ విధానంలో పండించడం జరుగుతుంది.ఈతోటలో అంతర్‌పంటగా వేరుసెనగ కూడా వేయడం జరిగింది. ఇది తెలుసుకున్న వ్యవసాయ కళాశాల అధ్యాపకులు తమ విద్యార్తులను ఒక రోజు క్షేత్ర ప్రదర్శనలో భాగంగా రైతు రత్నశేఖర్‌రెడ్డి పండిస్తున్న రకాలను అవలంబిస్తున్న వ్యవసాయ పద్ధతులను గురించి తెలుసుకోవడం జరిగింది. పీలేరు పరిసర ప్రాంతాల్లో రైతులు పండితస్తున్న వరి వేరుసెనగ టమోటా, మిర్చి, వంకాయ, కర్బూజ పంటలను కూడా సందర్శించి వాటిని ఆశించే చీడపిడలు బ్యాక్టీరియా, బూజు తెగులను కూడా ఈక్షేత్ర ప్రదర్శనలో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సంధ్యారాణి, హిమశ్రీ, ప్రదీప్, బోదేషావలి, సుదారాణి తదితరులు పాల్గొన్నారు.

## అప్పులు ఫుల్ అభివృద్ధి నిల్

### డాక్టర్ ఎన్. తులసిరెడ్డి



రాయచోటి, ఆగస్టు 22 ప్రభాతవార్త :

రాష్ట్రం లో అప్పులు ఫుల్ అభివృద్ధి నిల్ సంక్షోభంలో సంక్షేమం అని మూడు ముక్కల్లో చెప్పవచ్చునని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మే 30, 2023 నాటికి జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి నాలుగు సంవత్సరాలు కాలంలో రాష్ట్రం అప్పుల కుప్ప అయిందని అన్నారు. 1956 నుండి 2014 వరకు 58 ఏళ్ళు కాగా నీలం సంజీవరెడ్డి నుండి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి వరకు 16 మంది ముఖ్యమంత్రుల పాల నలో రాష్ట్ర చేసిన అప్పు లక్ష కోట్ల రూపాయలు. అయితే 20 14 నుంచి 2019 ఐదు సంవత్సరాలలో చంద్రబాబు నాయు డు ప్రభుత్వం చేసిన అప్పులు రూ.150 కోట్లు. 2019 నుంచి ఐదు సంవత్సరాలలో జగన్ ప్రభుత్వం చేసిన అదనపు అప్పు లు 7.50 లక్షల కోట్ల రూపాయలు అని ఆయన అన్నారు. దీనికి తోడు వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రంలో జగన్ ప్రభు త్వం సాగునీటి రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు అసెంబ్లీ కన్వీ నర్ అల్లా బకాష్ సిఎల్పి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని సంక్షేమ పథకాలు కర్ణాటక లాగా ఆంధ్ర లో కూడా అమలవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో రాయచోటి సమన్వయ కమిటీ సభ్యులు ఎస్ఎండి గౌస్ దర్బార్ మహమ్మద్ రఫీ ఫరూక్ చిన్నకృష్ణ ఖదీర్ ఖాదర్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

